


షణ్ముఖ

# వెలుగు


RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 29 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 11 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 29 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 11 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-


# నేటి నుంచి కలెక్టర్ల సమావేశం



- పాలనాధికారులకు రెండు రోజుల పాటు దిశా నిర్దేశం చేయనున్న సీఎం
- ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసుకొచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సీఎం దిశానిర్ధేశం
- రానున్న నాలుగున్నరేళ్లు ఏ విధమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అంశంపై చర్చ
- 26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో జరిగే ఈ సదస్సులో వారి అభిప్రాయాలను తెలుసుకోనున్న సీఎం
- గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం ఒకే ఒకసారి మాత్రమే కలెక్టర్లతో సమావేశం నిర్వహించగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెలల్లోనే రెండవ సారి సమావేశం కావడం విశేషం

**అమరావతి**

కలెక్టర్ల సమావేశం వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్ర బాబు నాయుడు అధ్యక్షతన బుధ, గురువారాల్లో ఈ సదస్సు జరగనుంది. ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసుకొచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సీఎం దిశానిర్ధేశం చేయనున్నారు. రానున్న నాలుగున్నరేళ్లు ఏ విధమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అంశంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. 26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో జరిగే ఈ సదస్సులో వారి అభిప్రాయాలను సీఎం తెలుసుకోనున్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం ఒకే ఒకసారి మాత్రమే కలెక్టర్లతో సమావేశం నిర్వహించగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు - మిగతా3లో



## అసలు జగన్‌కు మతిస్థిమితం ఉందా

- అసలు దిశాచట్టం అమలులో ఉందా?
- వైసీపీ హయాంలో ఎన్ని ట్రయిల్స్ జరిపారు? ఎంత మందికి శిక్ష వేశారు?
- కార్మిక శాఖామంత్రి మంత్రి వాసంశెట్టి సుభాష్
- అసెంబ్లీలో తీర్మానం చేసి చప్పట్లు కొట్టారు తప్ప గత ప్రభుత్వం దిశాచట్టం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు

**అమరావతి**

మాజీ సీఎం వైఎస్ జగన్ దిశాచట్టం గురించి మాట్లాడుతూ మంత్రి లోకేష్, హోంమంత్రి గురించి మాట్లాడారని.. అసలు దిశాచట్టం అమలులో ఉందా? వైసీపీ హయాంలో ఎన్ని ట్రయిల్స్ జరిపారు? ఎంత మందికి శిక్ష వేశారు? అని కార్మిక - మిగతా3లో



## 17న మంగళగిరికి రాష్ట్రపతి

### విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎస్ ఆదేశం

**అమరావతి**

ఈనెల 17వతేదీన మంగళగిరి ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించి విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సిఎస్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ దేశ ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతి రాష్ట్ర పర్యటన విజయవంతం చేసేందుకు ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం ఏ చిన్నపాటి పొరపాట్లకు ఆస్కారం లేని రీతిలో కట్టుదిట్టమైన - మిగతా3లో



## రాజ్యసభ స్థానాలకు నామినేషన్ వేసిన కూటమి అభ్యర్థులు

- ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలు
- నిన్న కూటమి అభ్యర్థులను ప్రకటించిన సీఎం చంద్రబాబు
- నామినేషన్ వేసిన బీదా మస్తాన్ రావు, సానా సతీశ్, ఆర్.కృష్ణయ్య
- ఏకగ్రీవంగా ఎన్నిక కానున్న కూటమి అభ్యర్థులు



## ఉత్తరాదిపై చలి పంజా

- పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ఢిల్లీ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు చలికి గజగజ
- పలుచోట్ల దట్టమైన పొగమంచు
- గరిష్టంగా 10 డిగ్రీల సెల్సియస్, కనిష్టంగా మైనస్ 2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు



## ఇప్పటికైనా మీ ముసుగు తీయండి సార్

- ఏపీ సీఎం చంద్రబాబుపై షర్మిల ధ్వజం
- కడప స్టీల్ ప్లాంట్ కడతారా ? కట్టరా?
- ప్రతిపాదన వస్తే ఆలోచన చేస్తామని చెప్పడం ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలతో బీజేపీ చెలగాటం ఆడుతుంది
- అసలు ప్లాంట్ ప్రతిపాదనే తమ దగ్గర లేదని అపహాస్యం చేసినట్లు మాట్లాడటం నిజంగా సిగ్గుచేటు

**విజయవాడ**

కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై కేంద్ర మంత్రి %ఎణ% కుమారస్వామి చేసిన వ్యాఖ్యలు మరోసారి ఏపీ ప్రజలను అవమానించినట్లే అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఆ వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. అసలు ప్లాంట్ ప్రతిపాదనే తమ దగ్గర లేదని అపహాస్యం చేసినట్లు మాట్లాడటం నిజంగా సిగ్గుచేటు అని విమర్శించారు. ప్రతిపాదన వస్తే ఆలోచన చేస్తామని చెప్పడం ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలతో బీజేపీ చెలగాటం ఆడుతుంది అనడానికి నిదర్శనమని చెప్పారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ఎంపీలు మౌనంగా ఉండటం వారి చేతకానితనానికి అద్దం పడుతుందని ధ్వజమెత్తారు. - మిగతా3లో

# ఆ బాధ్యత మీరే తీసుకోవాలి



- పవన్ కల్యాణ్‌కు ఉండవల్లి రిక్వెస్ట్
- బీజేపీతో కలిసి అధికారంలో ఉండటంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సినవన్నీ రాబట్టుకోవడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- సుప్రీంకోర్టులో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర విభజన అంశాన్ని కూడా ఒక కొలిక్కి తీసుకురావాలని విజ్ఞప్తి
- పార్లమెంటు ఉభయ సభల్లోనూ విభజన జరిగిన తీరు, తద్వారా మనకు జరిగిన అన్యాయంపై చర్చకు నోటీసులు ఇప్పించాలి

**అమరావతి**

రాష్ట్ర విభజన కారణంగా ఏపీకి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యతను తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ కోరారు. బీజేపీతో కలిసి అధికారంలో ఉండటంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సినవన్నీ రాబట్టుకోవడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ మేరకు నాలుగు పేజీలతో కూడిన సుదీర్ఘ లేఖను పవన్‌కల్యాణ్‌కు ఉండవల్లి రాశారు. సుప్రీంకోర్టులో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర విభజన అంశాన్ని కూడా ఒక కొలిక్కి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు ఏవిధంగా అన్యాయం జరిగిందో దేశ ప్రధాని, హోంమంత్రిలు పలుపార్లు పార్లమెంటులో ప్రస్తావించారు కానీ.. మన రాష్ట్ర ఎంపీలు మాత్రం దీనిపై - మిగతా3లో



## కేబినేట్ భేటి ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

- రానున్న సాధారణ ఎన్నికలు.. జమిలిగానే జరపాలని ప్రధాని మోదీ వ్యూహాత్మంగా అడుగులు
- తదుపరి ఎన్నికలపై ఇప్పటికే ప్రధాని మోదీ కార్యచరణ ప్రారంభించారని ఎన్డీఏలోని కీలక భాగస్వామి, టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం
- ఒకే దేశం.. ఒకే ఎన్నికకు సంబంధించిన ముసాయిదా బిల్లును కేంద్ర న్యాయ శాఖ రూపకల్పన చేసే పనిలో నిమగ్నం
- ఇక 2027లో దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా మోదీ సర్కార్ పావులు



## రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

- పార్లమెంటరీ చరిత్రలోనే తొలిసారి.. 71 మంది ఎంపీల సంతకాలతో నోటీసు
- పక్షపాతంగా వ్యవహరిస్తున్నారంటూ ఆక్షేపణ
- తీర్మానం ఆమోదానికి అవకాశం లేనట్టే
- 14 రోజుల ముందుగా నోటీసు ఇస్తేనే ఛాన్స్
- మరో 8 రోజుల్లోనే ముగిసిపోనున్న ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు

# ఆ బాధ్యత మీరే తీసుకోవాలి..



-మొదటిపేజీ తరువాయి

చర్చ జరగాలని కోరలేదని ఉండవల్లి అరుణ్‌కుమార్ తెలిపారు. అందుకే ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని పార్లమెంటు ఉభయ సభల్లోనూ విభజన జరిగిన తీరు, తద్వారా మనకు జరిగిన అన్యాయంపై చర్చకు నోటీసులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టులో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై త్వరితగతిన ఓ కొలిక్కి తీసుకురావాలని కోరారు.

ఉండవల్లి లేఖ..

గౌరవనీయులైన పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ గారికి .

ది. 18-2-2014న రాష్ట్ర విభజన బిల్లు విషయమై ఏ విధమైన చర్చా జరగకుండా..ఎంతమంది విభజనకు అనుకూలమో%ొ% ఎంతమంది వ్యతిరేకమో డివిజన్ ద్వారా లెక్క తేల్చకుండా, తలుపులు మూసేసి(డివిజన్ జరిగితేనే తలుపులు మూస్తారు) టెలివిజన్ ప్రత్యక్ష ప్రసారం నిలిపివేసి, రాష్ట్ర విభజన జరిగిపోయిందని లోక్ సభలో ప్రకటించిన విషయం మీకు తెలిసిందే.

ఈవిషయమై నేను సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పదేళ్లుగా నడుస్తూనే ఉంది. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలు చేయలేదు.

18-2-2018న మీ చే ఏర్పాటు చేయబడిన ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ, కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన బకాయిలు రూ. 74542 కోట్లుగా లెక్క తేల్చింది.

16-7-2018న అప్పటి ముఖ్యమంత్రి గౌరవ శ్రీ చంద్రబాబునాయుడు గారిని కలిసి లోక్ సభలో జరిగిన అఘాయిత్యం గురించి వివరించాను. నేను చూపించిన లోక్ సభ రికార్డులను పరిశీలించిన చంద్రబాబునాయుడు గారు నా వాదనతో ఏకీభవించి, లోక్ సభలో ఈవిషయం చర్చించేందుకు నోటీసు ఇవ్వాలని, అలాగే సుప్రీంకోర్టులో రాష్ట్రం తరుఫున అఫిడవిట్ దాఖలు చేయాలని నిర్ణయించారు. కారణాలేమైనప్పటికీ అవి అమలు కాలేదు.

29-1-2019న విజయవాడలో నేను ఏర్పాటు చేసిన సమావేశానికి వైఎస్సార్సీపి, మార్క్సిస్టు పార్టీలు తప్ప మిగిలిన ముఖ్యమైన పార్టీలకు చెందిన నాయకులంతా హాజరయ్యారు. జనసేన పార్టీ అధ్యక్ష హోదాలో మీరే ఈసమావేశానికి స్వయంగా హాజరవడంతో సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. 2019 ఎన్నికల తరువాత ఎవరు అధికారంలోకి వచ్చినా, మనకు జరిగిన అన్యాయం విషయమై పార్లమెంటులో చర్చించాలని, సుప్రీంకోర్టులో ప్రస్తావించాలని ఆ రోజున సమావేశంలో తీర్మానించుకున్నాం. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపి అధికారంలోకి వచ్చింది. వెంటనే నేను ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి(చంద్రబాబుగారికి రాసినట్టే) ఒక లేఖ రాశాను. ఆంధ్రప్రదేశ్ కు జరిగిన అన్యాయం గురించి ప్రస్తావించాలని, సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరుపున అఫిడవిట్ దాఖలు చేయాలని, నాటి ప్రధాని రాజ్యసభలో ఇచ్చిన హామీల విషయమై గట్టిగా నిలదీయాలని కోరాను. గౌరవ జగన్మోహన్ రెడ్డి గారి కార్యాలయం నుంచి నాకే సమాధానమూ రాలేదు.

4-3-2022న సుప్రీంకోర్టు విచారణలో ఉన్న నా రిట్ పిటిషన్ లో మార్పులు చేశాను. రాజ్యాంగ విరుద్ధంగా జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను దృష్టిలో ఉంచుకుని 'ఇక ముందు రాష్ట్రాల విభజన ఎలా చేయాలో స్పష్టమైన గైడ్ లైన్స్ ఇవ్వమని, విభజన ద్వారా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ కు విభజన చట్ట ప్రకారం ఇస్తామన్నవి, రాజ్యసభలో ప్రధాన మంత్రి ఇస్తామని వాగ్దానం చేసినవి ఇప్పించమని, ఆర్థిక ఒడిదుడుకుల నుంచి బైటపడేసేలా తగు ఆర్డర్లు ఇమ్మని కోరాను.

28-11-2022న సుప్రీంకోర్టులో ఒక అనూహ్యమైన సంఘటన జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున కోర్టుకు హాజరైన సీనియర్ అడ్వకేట్ శ్రీ అభిషేక్ సింఘ్వీ వాదిస్తూ%ొ% ఇన్నేళ్ల తరువాత ఈకేసును విచారించడం తేనెతుట్టెను కదిలించినట్టవుతుంది కాబట్టి ఈకేసును ఇక మూసివేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున హాజరైన న్యాయవాది ఈవిధమైన వాదన చేయడం నన్నే కాకుండా ఆరోజు కోర్టులో ఉన్న తెలుగు లాయర్లందర్నీ విస్మయానికి గురిచేసింది. సింఘ్వీ చేసిన వాదనను నాతో పాటు మిగతా లాయర్లందరూ గట్టిగా వ్యతిరేకించారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా జరిగిన ప్రక్రియపై విచారణే అనవసరమనడం, కేంద్రం కనీసం కౌంటర్ కూడా" దాఖలు చేయకపోవడం కోర్టు దృష్టికి తెచ్చాం.

23-2-2023న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూణ్ణాళ్ల క్రితం అభిషేక్ సింఘ్వీ చేసిన వాదనతో ఏకీభవించకుండా, ఆంధ్రప్రదేశ్ కు రాజ్యాంగ విరుద్ధంగా జరిగిన విభజన వల్ల జరిగిన నష్టాలన్నీ వివరిస్తూ, నా వాదనను బలపరుస్తూ కౌంటర్ దాఖలు చేసింది.

అటు పార్లమెంటులో%ొ%.ఈపదేళ్లలో, ఫిబ్రవరి 2014 నాడు ఉభయ సభల్లో జరిగిన ప్రహసనం గురించి టిడిపి వారు గానీ, వైఎస్సార్సీపీ వారు గానీ చర్చకు నోటీసు ఇవ్వలేదు. నేను మన సభ్యులందరినీ ఈవిషయం పార్లమెంటులో చర్చించవలిసిందిగా కోరుతూనే ఉన్నాను. మనందరమూ ఆంధ్రకు జరిగిన అన్యాయం గురించి నిరంతరం మాట్లాడుతూనే ఉంటాం గానీ పార్లమెంటులో ఆ సంఘటన మీద, ఎందుకో గానీ చర్చించేందుకు ఇష్టపడటం లేదు. 7.2.2018న సాక్షాత్తూ భారత ప్రధాని నరేంద్రమోడీ గారు లోక్ సభలో మాట్లాడుతూ "మీరు పార్లమెంటు తలుపులు మూసేశారు. సభ ఆర్డర్ లో లేదు. ఆంధ్రప్రజల మనోభావాలను విస్మరించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మీరే విత్తనాలైతే ఆంధ్రాలో నాటారో%ొ%. నాలుగేళ్లయినా విభజన సమస్యలు ఇంకా రగులుతూనే ఉన్నాయి." అన్నారు.

8-2-2022న నరేంద్రమోడీ గారు రాజ్యసభలో మాట్లాడుతూ "మైకులా పేశారు, చిల్లీ స్ప్రే వాడారు. అసలు చర్చే లేదు. ఇదేనా ప్రజాస్వామ్యం%ొ% ఇలాగేనా చేయటం" అంటూ నిలదీశారు.

5-8-2019న కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారు రాజ్యసభలో " ఒక్కసారి కళ్లుమూసుకుని ఆరోజున రాష్ట్ర విభజన మీరెలా చేశారో గుర్తుకు తెచ్చుకోండి%ొ%సభ్యులందర్నీ బైటకు పంపేసి, తలుపులు మూసేసి, ప్రత్యక్ష టీవీ ప్రసారాలు ఆపేసి, ఆంధ్ర-తెలంగాణాలను విడదీశారు. అంటూ దుయ్యబట్టారు.

6-8-2019న అమిత్ షా గారు లోక్ సభలో " ఈసభ ద్వారా ఆంధ్ర-తెలంగాణా ప్రజలకే కాక యావత్ దేశ ప్రజలకూ చెప్పదలిచాను. ఏమి చర్చించారు. ఒక ప్రతిపాదన పంపారు. మూడింట రెండొంతుల మెజార్టీతో అసెంబ్లీ తిరస్కరించింది. ఉభయ సభలూ తిరస్కరించాయి. ముఖ్యమంత్రి రాజీనామా చేశారు. అయినా రాష్ట్ర విభజన చేసేశారు. ఏం చర్చించారు.!? లోక్ సభ తలుపులు మూసేసి, మార్షల్స్ ఎంపిలను ఎత్తి బయట పారేసి, బ్లాక్ డే ఈ వేళ కాదు. ఆరోజు బ్లాక్ డే. ఆరోజున మీరు పార్లమెంటు పవిత్రతను దిగజార్చిన రోజు" అంటూ ధ్వజమెత్తారు.

పార్లమెంటులో దేశ ప్రధాని, హోంమంత్రి ఆంధ్రప్రదేశ్ కు ఏ విధంగా అన్యాయం జరిగిందో పలుమార్లు ప్రస్తావించారు గానీ%ొ% మన రాష్ట్ర ఎంపిలు మాత్రం సభలో ప్రధాని, హోంమంత్రుల ప్రకటనలపై చర్చ జరగాలని కోరలేదు. "ఇన్నేళ్లయి పోయాక ఇప్పుడిక ఏం లాభం" అంటూ కొందరంటారు. ఎక్కడైతే మన నోరునొక్కి సభా నిబంధనలను తుంగలో తొక్కి భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించారో%ొ% అక్కడే మనకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటాలి అనేదే నా వాదన. చంద్రబాబు గారికి, మీకూ పార్లమెంటు రికార్డులు చూపించి మననెంత తీసిపారేశారో వివరించడం జరిగింది. ఇప్పుడు మీరిద్దరూ భారతీయ జనతా పార్టీతో కలిసి రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలోకి రావడం%ొ% విభజన సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలోనూ, సహకరించిన భారతీయ జనతా పార్టీ కేంద్రంలోనూ అధికారంలో ఉండటం%ొ%. మన రాష్ట్రానికి రావాల్సినవి రాబట్టుకోవడానికి, జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ఇదే సరైన సమయమని నా భావన. మీరీ విషయమై శ్రద్ధ తీసుకుని, పార్లమెంటు ఉభయ సభల్లోనూ విభజన జరిగిన తీరూ తద్వారా మనకు జరిగిన అన్యాయం విషయమై చర్చకు నోటీసులిప్పించాలనీ, సుప్రీంకోర్టులో చాలా కాలంగా పెండింగ్ లో పడిపోయిన రాష్ట్ర విభజన అంశాన్ని త్వరితగతిన ఒక కొలిక్కి తీసుకురావాలని కోరుతున్నాను.

## 17న మంగళగిరికి రాష్ట్రపతి

-మొదటిపేజీ తరువాయి



ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రపతి పర్యటన విజయవంతానికి చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. తాత్కాలిక కార్యక్రమం ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17వ తేదీన ఉ.11.20గం.లకు భారత వాయుసేన విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు.తదుపరి అక్కడి నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి మధ్యాహ్నం 12.05 గం.లకు మంగళగిరి ఎయిమ్స్ కు చేరుకుని అక్కడ జరిగే ఎయిమ్స్ ప్రథవ స్నాతకోత్సవంలో పాల్గొన్న అనంతరం గన్నవరం విమానాశ్రనం నుండి తిరిగి ప్రయాణం అవుతారని తెలిపారు. భారత రాష్ట్రపతి పర్యటనలో రాష్ట్ర గవర్నర్,రాష్ట్ర ముఖ్యమంత్రి,కేంద్ర,రాష్ట్ర మంత్రులు తదితర ప్రముఖులు పాల్గోనున్నందున అందుకనుగుణంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. అనంతరం ఆయా శాఖల పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా ఆదేశాలు జారీ చేశారు.గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలికే ఏర్పాట్లు సహా మంగళగిరి ఎయిమ్స్ లో స్నాతకోత్సవం పూర్తయి వెళ్ళే వరకూ గల ఏర్పాట్లన్నీ పటిష్టంగా చేపట్టాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ఈసమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణబాబు వైద్య ఆరోగ్యశాఖ పరంగా చేపట్టనున్న ఏర్పాట్లను సిఎస్ కు వివరించారు.ఈసమావేశానికి వర్చువల్ గా పాల్గొన్న డిజిపి ద్వారకా తిరుమల రావు పోలీస్ బందోబస్తు ఇతర ఏర్పాట్ల గురుంచి వివరించారు.అలాగే కృష్ణా,ఎన్టిఆర్,గుంటూరు జిల్లాల కలక్టర్లు బాలాజీ,లక్ష్మిష,నాగలక్ష్మి రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను సిఎస్ కు వివరించారు.ప్రోటోకాల్ విభాగం అనదపు సంచాలకులు మోహన్ తొలుత రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి వివిధ శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లను వివరించారు. ఈసమావేశంలో మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్,గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ సహా పలువురు వివిధ శాఖల అధికారులు వర్చువల్ గా పాల్గొని వారి వారి శాఖల చేస్తున్న ఏర్పాట్లను సిఎస్ కు వివరించారు.

## నేటి నుంచి కలెక్టర్ల సమావేశం

-మొదటిపేజీ తరువాయి

నెలల్లోనే రెండవ సారి సమావేశం నిర్వహిస్తోంది. సమావేశం మొదటి రోజున ఆర్టీజీఎస్, వినతుల పరిష్కారం, గ్రామ-వార్డు సచివాలయాలు, వాట్సాప్ గవర్నెన్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌పై చర్చిస్తారు. మధ్యాహ్నం నుంచి వ్యవసాయం, పశుసంవర్ధక, హార్టికల్చర్, పౌర సరఫరాలు, అడవులు, జలవనరులు, పంచాయతీరాజ్, నరేగా, రూరల్ వాటర్ సప్లై, సెర్ప్, పట్టణాభివృద్ధి, సీఆర్డీయే, శాంతి భద్రతలు వంటి అంశాలపై కాన్ఫరెన్స్‌లో చర్చిస్తారు. రెండో రోజు పరిశ్రమలు, ఐటీ, ఇండస్ట్రీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్, విద్యుత్, మానవవనరులు, ట్రాన్స్ పోర్ట్, రోడ్లు-భవనాలు, హౌసింగ్, హెల్త్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమం, రెవిన్యూ, ఎక్సైజ్, మైన్స్, డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ప్లాన్స్ వంటి వివిధ అంశాలపై అధికారులతో సీఎం చర్చిస్తారు. ఈ సమావేశంలో మంత్రులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.

## ఇప్పటికైనా మీ ముసుగు తీయండి సార్..



-మొదటిపేజీ తరువాయి

కడప ఉక్కు సీమ ప్రజల హక్కు అని షర్మిల తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో కేంద్రమే SAIL ఆధ్వర్యంలో నిర్మించి ఇచ్చేలా కాంగ్రెస్ సారథ్యంలోని %ఖూూ% ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. విభజన చట్టంలోనూ పెట్టిందని తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన బీజేపీ సర్కార్ విభజన హామీలను కాల రాసిందని మండిపడ్డారు. సీమ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని అన్నారు. కడప ప్రజలకు తీరని ద్రోహం చేసిందని.. తిరుపతి వేదికగా కడప స్టీల్ పై హామీ ఇచ్చిన మోదీ తర్వాత సాధ్యం కాదని, సొంత గనులు లేకుండా కష్టమని, లాభదాయకంగా లేదని సన్నాయి నొక్కులు నొక్కారని విమర్శించారు. కడప స్టీల్‌పై మీ వైఖరి ఏంటి ? కేంద్ర ఉక్కు శాఖ మంత్రి ప్రకటనకు మీరిచ్చే సమాధానం ఏంటి ? అసలు కేంద్రం పరిశీలనలో లేదనడం మీరు సమర్థిస్తారా ? కడప స్టీల్ ప్లాంట్ కడతారా ? కట్టరా? దీనిపై సూటిగా సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించారు. ఇప్పటికైనా స్టీల్ ప్లాంట్‌పై మీ ముసుగు తీయండి సార్ అని వ్యాఖ్యానించారు. అనాడు బీజేపీ మోసం చేసిందని, కేంద్రం సహకరించకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వమే ప్లాంట్ కడుతుందని ఒకసారి మీరు కొబ్బరి కాయ కొడితే%ొ% రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యం ఉండాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ రెండు సార్లు టెంకాయలు కొట్టారని అన్నారు. నాలుగు సార్లు శంకుస్థాపన జరిగి ఒక్క అంగుళం కూడా ముందుకు కదలని ప్రాజెక్టు ప్రపంచంలో ఏదైనా ఉందంటే అది కడప స్టీల్ మాత్రమే అని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ మూడో సారి అధికారంలో ఉందంటే మీ మద్దతు తోనే అని చంద్రబాబును ఉద్దేశించి షర్మిల అన్నారు. మీకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం అనుకుంటే, మోదీ ఇచ్చిన పదవులు ముఖ్యం కాకపోతే, విభజన హక్కు ప్రకారం కడప స్టీల్ ను కేంద్రం నిర్మించి ఇచ్చేలా ప్రకటన చేయించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. లేకుంటే భేషరతుగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి బీజేపీ కి ఇచ్చిన మద్దతు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రం సహాయం లేకుండా రాష్ట్రమే నిర్మించే పనికి మోదీకి భజన చేయాల్సిన అవసరం ఉందా.. తేల్చుకోవాలని హెచ్చరించారు.

## రాజ్యసభ స్థానాలకు నామినేషన్ వేసిన కూటమి అభ్యర్థులు

ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు సీఎం చంద్రబాబు నిన్న కూటమి తరఫున అభ్యర్థులను ప్రకటించడం తెలిసిందే. టీడీపీ నుంచి బీదా మస్తాన్ రావు, సానా సతీశ్, బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్య కూటమి తరఫున బరిలో దిగుతున్నారు. ఈ నేపథ్యంలో, కూటమి అభ్యర్థులు నేడు నామినేషన్లు దాఖలు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఏపీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర సమస్యలను పెద్దల సభలో లేవనెత్తుతామని తెలిపారు. కాగా, కూటమి అభ్యర్థులకు మద్దతుగా మూడు పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భారీగా తరలి వచ్చారు. ఖాళీగా ఉన్న ఈ మూడు రాజ్యసభ స్థానాలకు ముగ్గురు మాత్రమే నామినేషన్లు వేయడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది.

# అసలు జగన్‌కు మతిస్థిమితం ఉందా

-మొదటిపేజీ తరువాయి

శాఖామంత్రి మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీలో తీర్మానం చేసి చప్పట్లు కొట్టారు తప్ప గత ప్రభుత్వం దిశాచట్టం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అసలు దిశకు దిశానిర్దేశం ఏమైనా ఉందా... ఒక అమ్మాయి బలైనప్పుడు ఏడు రోజుల్లోగా ఎంక్వైరీ అయిపోవాలన్నారు. 14 రోజుల్లో చార్జి షీట్ వేయాలని... ఇలా ఒక్క కేసు అయినా ఇన్వెస్టిగేషన్ చేయగలిగారా అని నిలదీశారు.

**కఠినమైన శిక్షలు...**

2023లో భారతీయ న్యాయ సంహిత అమలులోకి వచ్చాక కఠినమైన శిక్షలు ఇలాంటి నేరాలకు అందులో పొందుపర్చారని తెలిపారు. మాజీ సీఎం జగన్ పప్పు, తుప్పు అన్నారని.. చివరకు తుక్కు ఊడి పోయి 11 సీట్లతో మిగిలారంటూ ఎద్దేవా చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో మాజీ ముఖ్యమంత్రికి మతి స్థిమితం ఉందా లేదా అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. తాము మరోసారి అధికారంలోకి వస్తే చంద్రబాబును జైల్లో పెడతాను అంటున్నారని.. ఒక సారి పెట్టినందుకు ఏమైందో ఇంకా తెలిసి రాలేదా అని ప్రశ్నించారు.

**మందుల రూపంలో అవినీతి...**

కార్మిక శాఖలో అయిదు సంవత్సరాలు గత ప్రభుత్వ నిర్వాకంతో కేంద్రం నిధులు వెనెక్కి వెళ్లిపోయాయన్నారు. 2021-22 లో 3593మంది భీమా అప్లై చేస్తే 953 మందికే



ఇచ్చారని తెలిపారు. కార్మికుల దేహాలపై చిల్లర ఏరుకున్నారంటూ మండిపడ్డారు. సూళ్లూరుపేటలో ఒకే సంవత్సరంలో 48 మెడికల్ క్యాంపులు పెట్టాన్నారు. అక్కడ ఏది బడితే అది మందుల రూపంలో ఇచ్చి దుర్వినియోగం, అవినీతికి పాల్పడ్డారని వ్యాఖ్యలు చేశారు. కార్మికుడి ఆరోగ్యంపై ఎలాంటి చిత్తశుద్ధి గత ప్రభుత్వానికి లేదన్నారు. అప్పట్లో ప్రతి శాఖలో అవినీతిమయమే అని వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నాయుడు మొదటి మీటింగ్‌లోనే కక్షసాధింపులు ఉండవు అని తెలిపారన్నారు. ప్యాక్టరీలలో జరిగే ప్రమాదాలపై వసుద మిశ్రా ఆధ్వర్యంలో ఓ కమిటీ వేశారని తెలిపారు. ఆవిడ నివేదిక అందించాక దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.

**వారిని ఉపేక్షించం...**

ప్యాక్టరీల్లో యాక్సిడెంట్స్ జరగకుండా చూస్తామన్నారు. మహిళలను ఇబ్బంది పెడుతూ పోస్టులు పెట్టేవారిని ఉపేక్షించేది లేదని సీఎం స్పష్టం చేశారన్నారు. జగన్ అవగాహన లేని మాటలు మాట్లాడి ప్రజల్లో చులకన అవ్వద్దంటూ హితవుపలికారు. 96 డిస్పన్సరీలు ఉన్నాయని... వీటికి సంబంధించి ఇండెండ్‌లు పెట్టామన్నారు. యలమంచిలిలో ఈఎస్ఐ ఆసుపత్రికి శంఖుస్థాపన చేశామన్నారు. అమరావతిలో 150 బెడ్ల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్యాక్టరీలలో 256 హైరిస్క్ అని గత ప్రభుత్వంలో గుర్తించారన్నారు. ఈ ప్యాక్టరీల భద్రతపై సేఫ్టీ ఆడిట్ చేయడానికి 70 కంపెనీలు ఉండగా కేవలం 4 కంపెనీలకు ఇచ్చారన్నారు. దీంతో ఆయా కంపెనీలు తప్పుడు రిపోర్టులు ఇచ్చాయని తెలిపారు. అందుకే ఎలాంటి పొరపాటు జరగకుండా సేఫ్టీ ఆడిట్ విషయంలో నిబంధనలు కఠినతరం చేశామని చెప్పారు. ఆడిట్ చేసే సంస్థకు 25 సంవత్సరాలు ఎక్స్పీరియన్స్ ఉండాలనే నిబంధనను పెట్టామన్నారు. టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు లేఖ రాయవచ్చని.. సీఎం దృష్టికి తన అభిప్రాయాన్ని తీసుకెళ్లవచ్చని.. సీఎం దానిపై పరిశీలించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. గత అయిదేళ్లు భవన నిర్మాణ కార్మికులకు పథకాలు కూడా జగన్ సర్కార్ తీసేసిందన్నారు. ఇసుక దొరకకుండా చేసి భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకుండా చేశారని మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యలు చేశారు.

# ఆపరేషన్ గరుడలో దిమ్మ తిరిగే నిజాలు

**విశాఖపట్టణం :** ఈ ఏడాది మార్చిలో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ 'ఆపరేషన్ గరుడ' చేపట్టి విశాఖపట్నం పోర్టులో 25 టన్నుల ఇనాక్టివ్ డ్రైడ్ ఈస్ట్ ఉన్న కంటైనర్‌ని స్వాధీనం చేసుకుంది.డ్రైడ్ ఈస్టులో డ్రగ్స్ సబ్‌స్టాన్స్ ఉన్నట్లు అనుమానం ఉందని, అందుకే ఈ కంటైనర్‌ని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు అప్పుడు సీబీఐ పేర్కొంది.ఎనిమిది నెలల తర్వాత.. అంటే డిసెంబర్ మొదటి వారంలో ఈ కంటైనర్‌లో ఉన్నది కేవలం ఇనాక్టివ్ డ్రైడ్ ఈస్ట్ మాత్రమేనని, డ్రగ్స్ కాదని విశాఖ కోర్టు (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ కోర్టు)కు సీబీఐ రిపోర్టు అందించింది.దీని ఆధారంగా ఆ కంటైనర్‌ను విడుదల చేసినట్లు విశాఖపట్నం కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎన్.శ్రీధర్ చెప్పారు.ఈ కంటైనర్‌లోని డ్రైడ్ ఈస్ట్‌లో డ్రగ్స్ కలిపివున్నట్లు అనుమానిస్తున్నామని, అందులో భాగంగానే కంటైనర్‌ను సీజ్ చేసినట్లు మార్చి 21న విడుదల చేసిన ప్రకటనలో సీబీఐ పేర్కొంది.ఎనిమిది నెలల తర్వాత, ఆ కంటైనర్‌లో ఎలాంటి డ్రగ్స్ ఆనవాళ్లు లేవని, కేవలం డ్రైడ్ ఈస్టేనని కోర్టుకు సమర్పించిన పత్రాల్లో పేర్కొంది. పోర్టులో డ్రైడ్ ఈస్ట్ కంటైనర్‌లో డ్రగ్స్ అనవాళ్లు ఉన్నట్లు అనుమానించామని, ఆ తర్వాత శాంపిల్స్‌ను పరీక్షకు పంపగా.. వాటిలో డ్రగ్స్ అవశేషాలేమీ లేవని రిపోర్టు వచ్చినట్లు కోర్టుకు ఇచ్చిన నివేదికలో సీబీఐ పేర్కొంది.డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, 1985 ప్రకారం 2024 మార్చి 22న కేసు (బీ/ఐ 52-ం) నమోదు చేసి కంటైనర్ నుంచి సేకరించిన 100 శాంపిల్స్‌ను పరీక్షల కోసం పంపించాం. దీనికి సంబంధించిన ఫలితాలను దిల్లీలోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (సీఎఫ్ఎస్ఎల్) జూన్ 21న అందజేసింది. ఇందులో ఎటువంటి నార్కోటిక్ డ్రగ్స్ కానీ, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ కానీ లేవని పేర్కొంది" అని సీబీఐ విశాఖ ఎన్డీపీఎస్ కోర్టుకు తెలిపింది.ఆ తర్వాత, సీజ్ చేసిన కంటైనర్‌ను సంధ్య ఆక్వాకు అప్పగించాలని కోర్టు ఆదేశాలిచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు, సంధ్య ఆక్వా కంపెనీకి అప్పగించినట్లు విశాఖ కస్టమ్స్ అధికారులు తెలిపారు."సీబీఐ విచారణ ముగిసింది. కంటైనర్‌లోని డ్రైడ్ ఈస్ట్‌లో ఎలాంటి డ్రగ్ సబ్‌స్టాన్స్ ఉన్నట్లు తేలలేదని సీబీఐ కోర్టుకు సమర్పించిన క్లోజర్ రిపోర్టులో పేర్కొంది. దాంతో మేం కంటైనర్‌ని విడుదల చేశాం" అని విశాఖపట్నం కస్టమ్స్ ప్రిన్సిపాల్ కమిషనర్ ఎన్.శ్రీధర్ తెలిపారు.ఏపీలో ఎన్నికల హడావుడి ఉన్న సమయంలో.. అంటే, ఈ ఏడాది మార్చి 21న విశాఖ పోర్టులో 25 టన్నుల డ్రగ్స్ దొరికాయంటూ వార్తలు గుప్పుమన్నాయి. ఆ తర్వాత రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా విశాఖలో దొరికిన అనుమానిత డ్రగ్స్ కంటైనర్ పైనే చర్చ జరిగింది.మరోవైపు రాజకీయ పార్టీలు ఈ కంటైనర్ మీదంటే, మీదంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నాయి.ఆ కంటైనర్‌ను ఆర్డర్ చేసిన సంధ్య ఆక్వా కంపెనీ ప్రతినిధులు మాత్రం తమకు రాజకీయ పార్టీలతో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.బ్రెజిల్‌లోని డ్రైడ్ ఈస్ట్ సప్లై చేసే కంపెనీకి విశాఖపట్నంలోని సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ 25 టన్నుల డ్రైడ్ ఈస్ట్‌ను విశాఖకు డెలివరీ

షణ్ముఖ వెలుగు ePaper www.shanmukhavelugu.com 3 11.12.24 బుధవారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు భేటీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 10)

ఒంగోలు నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో దామచర్ల జనార్దన్ రావు చర్చించారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలోని వారి కార్యాలయం నందు కలిసి పలు సమస్యలపై చర్చించడం జరిగినది.ముఖ్యంగా ఒంగోలు నగరానికి యువగలం పాదయాత్రలో నారా లోకేష్ హామీ మేరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంజూరు చేయాలని కోరారు. అసంపూర్తిగా వున్న తాగునీటి పథకంకు కూడా నిధులు మంజూరు, పోతురాజు కాలువ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలిని కోరారు. ఒంగోలు నియోజకవర్గంలో జగనన్న లేవుట్స్ లో పనులు చేయకుండా బిల్లులు డ్రా చేసుకున్న విధానాన్ని వారికి వివరించి వాటిపై విజిలెన్స్ విచారణ చేయాలి కోరడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పదించడం జరిగిందని దామచర్ల తెలిపారు. ఒంగోలు నగరంలో జరుగుతున్న వార్డుకో వారం, ఇంటింటికీ సమగ్ర సర్వే యొక్క వివరాలను వారికి వివరించడం జరిగింది. దీని పై ముఖ్యమంత్రి జనార్దన్‌ను అభినందించడం జరిగినది.




# రేషన్ బియ్యం మాకేం భయ్యం

## సబ్ కలెక్టర్ దాడిలో 64 కింటాలు పట్టబడిన ఆగని రేషన్ దందా

## నియోజకవర్గంలో ఏరియాల వారిగా రేషన్ బియ్యం కొనుగోల్లు

## గౌడం నుండే రేషన్ షాపులకు ముందుకోతాగా వెళ్ళుతున్న రేషన్ బియ్యం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 10)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి నియోజకవర్గంలో రేషన్ బియ్యం దందా నువ్వు ఆ మండలం నేను ఈ మండలంగా కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యంలో అక్రమాలు జరిగితే ఎంతటి వారి మీదైనా కఠినచర్యలు ఉంటాయని ఆదేశాలు ఇచ్చినా... మమ్మల్ని ఆపేదెవరు... అడ్డుకునేవారెవరు అన్నట్టుగా నియోజకవర్గంలో మండలాల వారిగా అక్రమ రేషన్ దందా విచ్చలవిడిగా సాగుతుంది. ఈ రేషన్ దందాలో పోటా, పోటీగా నాయకులే వ్యాపారులుగా మారడంతో మండలాలల్లో పెత్తనం చేస్తున్న నాయకుల మధ్య రేషన్ బియ్యం రచ్చ రగులుతుందన్న ఆరోపణలు బాగానే వినిపిస్తున్నాయి. ఇదే అదునుగా రేషన్ షాపులకు చేరవలసిన రేషన్ బియ్యం కోటాలో ముందుగానే నిలిపివేసి షాపులకు చేరవేస్తున్నట్టు సమాచారం. దీనికి తోడు యండియులు ఆయా వీధులలో రేషన్ వాహనాన్ని నిలిపివేసి బియ్యం ఇవ్వకుండా కేజికి రూ.10 చొప్పున కొనుగోలు చేసి బయట రూ.20 రూపాయల చొప్పున అమ్ముకుని జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. అదే విధంగా త్రిపురాంతకం మండలంలోని కొంతమంది నాయకులే రేషన్ బియ్యం కొనుగోలు చేసి వాటాలు కుదరకు గొడవలకు దిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఇలా ఎప్పటికప్పుడు కొందరు అక్రమ వ్యాపారులు రేషన్ బియ్యంను కొనుగోలు చేసి అర్ధరాత్రి వేళలో ఊరు దాటిస్తున్నట్లు తెలుస్తోంది. మరి కొంతమంది అధికారపార్టీకి చెందిన నాయకులు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కొందరి వ్యక్తులను కూలీలుగా పెట్టుకుని రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నారు. ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నెత్తినోరు మొత్తుకుని చెబుతుంటే నాయకులు మాత్రం మమ్మల్ని ఆపేదెవరు... అడ్డుకునేది ఎవరు అన్నట్టుగా ఇష్టారాజ్యాంగా అక్రమ దందాలకు పాల్పడుతున్నారని పలువు ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతంగా ఉన్న ఈ నియోజకవర్గంలో రేషన్ దందాను నిలువరించే పరిస్థితి ఉందా అనే చర్చ సాగుతోంది.

# నాడైన నేడైనా మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు

## ప్రభుత్వ యంత్రాంగాన్ని చాలెంజ్ చేస్తున్న రేషన్ మాఫియా

## కాకినాడ అనుభవాన్ని వెక్కిరిస్తున్న కొండపి నియోజకవర్గం రేషన్ మాఫియా



(ఫొటో ఫైన్ ఫైల్ ఫొటో)

(షణ్ముఖ వెలుగు, కొండపి, డిసెంబర్ 10)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కేంద్రప్రభుత్వం పెద ప్రజలకు ఆహార భద్రత కల్పించేందుకు ఉద్దేశించిన రేషన్ బియ్యం నల్ల బజారుకు తరలి పోతున్నా జిల్లా యంత్రాంగం ఉదాసీనంగా ఉందని చెప్పడానికి ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం ఉదంటే ఆశ్చర్యం లేదు. రేషన్ మాఫియ కి తిరుగులేకుండ పోవడం తో కాకినాడ పార్ట్ ని అడ్డాగా చేసుకుని విదేశాలకు ఎగుమతి అవుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేసే బియ్యం అక్రమ నిల్వలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిలువరించారు. రాష్ట్ర ప్రభుత్వం దాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని విచారణ కి సీనియర్ ఐ పి ఎస్ వినీత్ బ్రిజిలాల్ నాయకత్వం లో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా చెలామణి ని అరికట్టేందుకు చర్యలు చేపడు తుండగా ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం కేంద్రంగా రేషన్ బియ్యం మాఫియా నాటికి నేటికి తేడా లేదు అన్నట్లు బరితెగిచ్చి రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలకు మాఫియా పాల్పడుతోంది. సింగరాయకొండ కేంద్రంగా నాటి నేటి రేషన్ బియ్యం మాఫియా చేపట్టిన చర్యలు వికటించి భారీగా అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యం లారీని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకుని రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని వాహనాన్ని సింగరాయకొండ పోలీస్ స్టేషన్ కి తరలించారు. పట్టుబడ్డ రేషన్ బియ్యాన్ని సింగరాయకొండ ఎం ఎల్ ఎస్ పాయింట్ కి అప్పగించారు.ఇది ఇలా ఉండగా తగ్గేదే లేదు అంటూ కొండపి నియోజకవర్గం టంగుటూరు మండలం ఆలకూర పాడు రేషన్ షాపు లో అక్రమంగా నిల్వ ఉంచిన అక్రమ రేషన్ బియ్యాన్ని ఎన్ ఫోర్స్మెంట్ అధికారులు స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు చేపట్టారు. ప్రభుత్వం ఎంత తీవ్రంగా పరిగణించినా రేషన్ బియ్యం మాఫియా తగ్గేదె లేదు అన్నట్లు నాటి నేటి రేషన్ బియ్యం మాఫియా ఎదేచ్ఛగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా సిద్ధం చేసి వ్యాపారంచేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు. రేషన్ బియ్యం పట్టివేత అంతా ఫార్స్ గా ఉంటుంది. మొక్కుబడిగా 6 ఎ కేసులు నమోదు చేసి చేతులు దులుపు కుంటున్నారు. క్షేత్ర స్థాయి లో జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని రేషన్ బియ్యం నల్ల బజారుకు తరలి పోకుండా చర్యలు తీసుకుంటారో లేదో కాలమే నిర్ణయించాలి.

# ల్యాండ్ గ్రాబింగ్ చట్టంతో కబ్జాదారుల భరతం పడతాం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 10)

రెవెన్యూ సదస్సుల ద్వారా 45 రోజులలోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించటమే ప్రభుత్వం లక్ష్యం అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం మండలంలోని కోలభీమునిపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతిపాలైందని, ఎక్కడ చూసినా భూకబ్జాలు దోపిడీలు పెరిగిపోయాయని, ప్రజలను భయాందోళనకు గురిచేసి భూములను వైసీపీ నాయకులు కబ్జాలు చేసి దోచుకున్నారని దాని నివారించడానికి మన తెలుగుదేశం ప్రభుత్వంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ఈ ప్రజా దర్బార్ కి సుమారు 78 వేల మంది రెవిన్యూ సమస్యలతో అర్జీలు ఇచ్చారని ఇది పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారని అన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ద్వారా గత ఐదు సంవత్సరాల్లో భూకబ్జాలకు పాల్పడిన వారి భరతం పడతామని ఈ చట్టంలో నిందితులుగా తెలితే కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు.అందువలన ప్రతి గ్రామంలో తండోపతండాలుగా ప్రజలు అర్జీలు ఇస్తున్నారని వాటిని తగు పరిశీలన జరిపి త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ప్రజలు ఏ రెవెన్యూ సమస్య ఉన్న ఈ రెవెన్యూ సదస్సులో తమ అర్జీలను ఇవ్వాలని కోరారు.త్వరలోనే ప్రజలకు నూతన రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చిరంజీవి, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, తెలుగు దేశం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.









# ఎస్సీ ఎస్టీల వర్గీకరణకు "సై" సంక్షేమ నిధులకు "నై"

## నిధుల్లేని ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు నామినేటెడ్ పదవులు
## ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలి
## దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 10)

ఎస్సీ, ఎస్టీల ఐక్యతను చీల్చే క్రిమీలేయర్, వర్గీకరణ అమలుకు సై సై అంటూ ఉవ్విళ్ళూరుతున్న చంద్రబాబు, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం నిధుల మంజూరుకు "నై" "నై" అంటున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అద్దంకి అంబేద్కర్ భవనంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు రిజర్వేషన్లకు వ్యతిరేకం అన్నారు. మోడీ హామీ సుప్రీం కోర్టు తీర్పులో ప్రతిస్పందిందన్నారు. 1994లో ఏపీలోకి బహుజన సమాజ్ పార్టీ ప్రవేశం, కాన్షీరాం రాకతో, ఉద్యమాలకు పరిమితమైన దళితులు రాజ్యాధికారంలో వాటాకు వచ్చారని గుర్తించిన చంద్రబాబు, ఎస్సీల ఐక్యతను విచ్ఛిన్నం చెయ్యడమే లక్ష్యంగా వర్గీకరణ ఉద్యమాన్ని ప్రోత్సహించాడన్నారు. 1994 ఏప్రిల్ లో కాన్షీరాం ఆంధ్ర రాజకీయాల్లో అడుగుపెట్టారని, దళితులు రాజ్యాధికారంలో వాటా అడుగుతున్నారని గుర్తించిన చంద్రబాబు ఎస్సీల మధ్య ఐక్యతను దెబ్బతీయడమే లక్ష్యంగా వర్గీకరణ ఉద్యమాన్ని ప్రోత్సహించాడన్నారు. 1994 ఏప్రిల్లో కాన్సిరాం వస్తే, 1994 జూలై 7న వర్గీకరణ ఉద్యమ ఊపిరి పోసుకుందన్నారు. చంద్రబాబు తన కోటరీలోని జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ను నియమించి వర్గీకరణ అనుకూలంగా నివేదిక తెప్పించుకున్నార న్నారు. వెంటనే వర్గీకరణ జీఓ కూడా ఇచ్చేసారన్నారు. వర్గీకరణ జీఓను ఏపీ హైకోర్టు, సుప్రీంకోర్టు కొట్టి వేశాయన్నారు. ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనం 2/3 మెజారిటీ సభ్యుల మద్దతుతో పార్లమెంటు మాత్రమే వర్గీకరణ అమలు చేయగలదని, రాష్ట్ర ప్రభుత్వాలకు వర్గీకరణ చేసుకునే హక్కు లేదని తీర్పు ఇచ్చిందన్నారు. సుప్రీం తీర్పుతో మరణశయ్య మీదకి చేరిన వర్గీకరణ ఉద్యమానికి వైయస్ రాజశేఖర్ రెడ్డి జస్టిస్ ఉష మెహ్రా కమిషన్ ఏర్పాటుతో ప్రాణం పోశాడన్నారు. దళితుల అణచివేత అగ్రకుల, మనువాద పార్టీల సిద్ధాంతమన్నారు. అందుకే చంద్రబాబు ప్రభుత్వం నియమించిన జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్, వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నియమించిన జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ వర్గీకరణకు అనుకూలంగా నివేదిక ఇచ్చాయన్నారు. వర్గీకరణ ఉద్యమం మాలలకు చదువులు, పదవులు, ఉద్యోగాలు వస్తున్నాయనే ఈర్ష్య నుంచి పుట్టిందన్నారు. అందుకనే వర్గీకరణ ఉద్యమకారులు ఎస్సీ



రిజర్వేషన్లను వర్గీకరించాలని డిమాండ్ చేశారే తప్ప, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, రిజర్వేషన్ల శాతం పెంచాలని ఏ రోజూ ఆందోళన చేయలేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయదని, తమిళనాడు తరహాలో ఎస్సీలకు రిజర్వేషన్ల శాతం పెంచాలని, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కృష్ణ మాదిగ చంద్రబాబును అడగడని నాగేంద్ర ఎద్దేవా చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లను, మాలల్ని బలహీనపరచటమే చంద్రబాబు ప్రధాన అజెండా అన్నారు. అందుకే చంద్రబాబు హయాంలో అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగాల కల్పన మొదలైందన్నారు. ప్రభుత్వంలో భర్తీ చేసే పోస్టులను కూడా ఔట్సోర్సింగ్ ఏజెన్సీలకు కేటాయించారన్నారు. పంజాబ్ ప్రభుత్వం వేసిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తానని చెప్పిన చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్లోని బాధిత ఎస్సీ ఎస్టీలకు సుమారు 100 కోట్ల రూపాయల రిలీఫ్ బడ్జెట్ ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలకు రుణాలు ఇచ్చేందుకు ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి బడ్జెట్ కూడా కేటాయించని చంద్రబాబు, అదే కార్పొరేషన్లకు ఛైర్మన్లను డైరెక్టర్లను నియమించి వారికి జీతభత్యాలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చేందుకు ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ బిల్లుల క్లియరెన్స్ కోసం వంద కోట రూపాయలు బడ్జెట్ రిలీజ్ చేయాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కిరణ్, బత్తుల మోహన్‌రావు, కాకుమాను రవి, ఎర్రమోతు నారాయణ, బొనిగల యోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి పడిపోయిన కంటైనర్ తప్పిన ప్రమాదం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 10)

చెన్నై నుండి రాజస్థాన్ వెళ్తు సుమారు 30 టన్నులు కంటైనర్ సోలార్ లోడ్ తో వెళ్తున్న ఆర్‌జే 01జీసీ 9764 గల కంటైనర్ అదుపు తప్పి తెల్లవారు జామున 5 గంటల సమయం లో కల్వరి టెంపుల్ ఎదురు రోడ్ హైవే పై అడ్డంగా పడిపోయింది. ఆ విషయం తెలుసుకున్న హైవే హెల్ప్ లైన్ సిబ్బంది 3 క్రేన్‌ల సాయంతో ట్రాఫిక్ కి ఇబ్బంది లేకుండా, ట్రాఫిక్‌ను డైవర్ట్ చేసి కంటైనర్‌ను పక్కకు తీశారు.

## బీసీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన పుల్లలచెరువు మండల నాయకులు

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, డిశంబర్ 10)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ నాయీ బ్రాహ్మణుల కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రుద్రకోట సదాశివరావు, తిరుమల తిరుపతి దేవస్థానము బోర్డు మెంబర్ వైద్యం శాంతారావు, కర్ణాటక నాయి బ్రాహ్మణ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు నరేష్‌లను మంగళవారం పుల్లలచెరువు నాయి బ్రాహ్మణుల మండల



నాయకులు ఒంగోలులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుల్లలచెరువు మండలంలో బీసీలకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో ముటుకూరి శ్రీనివాస్,చింతలచెరువు రాములు, ఏల్చూరి కొండలు, ముటుకూరి శ్రీను, ముటుకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సహజ వనరులను దోసేస్తున్న అదానీని వెంటనే అరెస్ట్ చేయాలి

### ఆదాని గ్రూప్ కంపెనీల అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి
### సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య డిమాండ్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 10)



ఆదాని గ్రూప్ కంపెనీల అవినీతిపై సంయుక్త పార్లమెంటరీ సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకొని వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ పిలుపులో భాగంగా మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ బీటీ శేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఆదాని గ్రూపు కంపెనీల అవినీతి తప్పిదాల అశ్రిత పక్షపాత ధోరణిని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని, మణిపూర్ లో హింసాత్మక పరిస్థితులపై పార్లమెంటులో చర్చించాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం ఉపసంహరించుకోవాలన్నారు. అధిక ధరలు అరికట్టాలని, నిరుద్యోగాన్ని నిర్మూలించాలని డిమాండ్ చేశారు. అమెరికాలోని న్యూయార్క్ ఈస్టన్ డిస్టిక్ కోర్టులో అదానిపై అవినీతి కేసు నమోదు అయిందన్నారు. విద్యుత్ ఒప్పందాల కోసం అదానీ నాలుగు రాష్ట్రాలలో దాదాపు రూ.2100 కోట్ల ముడుపులు ఇచ్చినట్టు ఆరోపణలున్నాయన్నారు. అత్యధిక భాగం రూ.1750కోట్ల ఆంధ్రప్రదేశ్ గత ప్రభుత్వం హయాం లో ముడుపులుగా ముట్ట చెప్పినట్లు తెలుస్తుందిని అన్నారు. దీని ఫలితంగా 25 సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రజలపై రూ.1,10కోట్ల మేర విద్యుత్ చార్జీల భారం పడుతుందని తెలిపారు. ఈ అంశం పై భవిష్యత్ లో మరెన్ని ఉద్యమాలు చేస్తామని ప్రకటించారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మన్నె సాంబశివరావు, మొగిలి చిన్న వెంకటేశ్వర్లు, చట్టం వీరయ్య, తదితరులు ఉన్నారు.

## వాతావరణ ఆధారిత పంట బీమా మామిడి అవగాహన సదస్సు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 10)

మండల కేంద్రమైన ఉలవపాడు రైతు సేవ కేంద్రం- 2లో మంగళవారం ఉద్యాన అధికారి బి జ్యోతి ఆధ్వర్యంలో వాతావరణ ఆధారిత పంట- భీమ మామిడి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యాన అధికారి ఎంవి సుబ్బారెడ్డి గౌరవ అధ్యక్ష వహించి రైతులకు మామిడి పంట బీమా నమోదు మీద సూచనలు చేశారు. మామిడి పంట బీమా 2250 ఒక ఎకరానికి కట్టుకున్న ఎడల రైతులకు వాతావరణంలో 15-12-2024 -30-05-25 వాతావరణం మార్పుల వలన కలిగే నష్టానికి ఇన్సూరెన్స్ 45,000 వరకు కవర్ అవుతుందని సూచించారు.అలాగే ఇది ఎఫ్‌పీవో‌గ్రూప్స్, రైతులు ముందుకు వచ్చి భీమా నమోదు చేసుకుంటే వారికి ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. ఏఐసీ ఇన్సూరెన్స్ కంపెనీ డిప్యూటీ మేనేజర్ ధనుంజయ ,వాతావరణ ఆధారిత బీమా గురించి వివరిస్తూ అధిక వర్షపాతం, ఉష్ణోగ్రతల వ్యత్యాసం, చీడపీడల నష్టం, వాతావరణంలో ఉన్న తేమ వంటి అంశాలు ఎంత మేర ఉండాలో నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో రైతు స్ఫూర్తి ఎఫ్‌పీసీ డైరెక్టర్ వై.బాలచందర్ ఉలవపాడు మామిడి ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సభ్యులు,ఉలవపాడు రైతులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు రాధా మాధవి, యలమందమ్మ పాల్గొన్నారు. ఉలవపాడు ఉద్యాన అధికారి బి. జ్యోతి ఆధ్వర్యంలో జరిగింది. సంగం,వింజమూరు, కావలి ఉద్యాన అధికారులు, కందుకూరు డివిజన్ , ఉలవపాడు గ్రామ ఉద్యాన సహాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం విభాగంలో పనిచేస్తున్న మేస్త్రీలుగా కొనసాగించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 10)

పారిశుద్ధ్యం విభాగంలో పనిచేస్తున్న మేస్త్రిలుగా కొనసాగించాలని మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద భిక్షాటన కార్యక్రమం చేపట్టడం జరిగింది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గత 36 రోజుల నుండి పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికుల విధుల్లో తీసుకోవాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రతి కార్మికుల్ని కార్మికుల కుటుంబాల్ని ఆదుకోవాలని, రోడ్డు మీదకు వచ్చిన మేస్తుల్ని విధుల్లోకి తీసుకోవాలని భిక్షాటన చేపట్టడం జరిగింది . ఈ సందర్భంగా యూనియన్ నగర గౌరవ అధ్యక్షులుటి .మహేష్ మాట్లాడుతూ నుంచి గత 15 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ ,టిడిపి, వైసిపి ప్రభుత్వంలో పారిశుద్ధ్యం విభాగంలో మేస్తులుగా కొనసాగారు అలాగే విధులు నిర్వహించే సందర్భంలో ప్రజల నుంచి మరియు కార్మికుల నుంచి నేటికీ ఎలాంటి సమస్యలుగానే ప్రస్థానం లేదు. 2024లో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే ఒంగోలు కార్పొరేషన్ నందు వివిధ విభాగాల్లో కార్మికుల్ని మరియు పారిశుద్ధ్య విభాగంలో మేస్త్రులు దొంగలు గంజాయి వాళ్లు అని ముద్ర వేసి, పనిచేయకుండా వేతనాలు తీసుకుంటున్నారని అభియోగాలు చేసి ఈరోజు గత మూడు నెలలు కావస్తున్న మేస్త్రిని విధులు నిర్మిస్తున్న రిజిస్టర్లో హాజరు ఆపి చూపించి వేతనాలు ఆపటం మరియు మీరు మేస్త్రిలు కాదు వర్కర్లని అని చెప్పటం ,అనేది హాస్యస్పందంగా ఉందని అన్నారు .నిజంగా మాస్టర్ రాకుండా వేతనాలు తీసుకున్న కార్మికులపై చర్యలు తీసుకోవాలి. ఆ విధానాన్ని కొనసాగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దాదాపు 75 మంది పారిశుద్ధ్య విభాగంలో పని చేస్తున్న మేస్త్రీల కార్మికులు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ బడుగు బలహీన వర్గాల నుండి మేస్త్రులుగా కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు. నేడు వీరందరినీ ఏదో ఒక నెపంతోటి విధులు, ఆపేసి రోడ్ల మీదకి వాళ్ల కుటుంబాల్ని నెట్టి ,ఆర్థిక ఇబ్బందులతోటే గురి చేయటం సరికాదని హెచ్చరించారు. ప్రక్షాళన చేస్తున్నావ్. పారిశుద్ధ్యని అభివృద్ధి చేస్తున్నావని మాటలతోటి ఈరోజు ఇక్కడున్న అధికారులు, ప్రజాప్రతినిధులు కాలయాపడంతోటి మూడు నెలలు పూర్తి అవుతున్న .నేటికీ విధుల్లో తీసుకుంటామని కానీ చర్చిస్తామని గాని యూనియన్‌తో గాని ఎలాంటి సమాచారం లేకుండా మొండిగా వ్యవహరిస్తున్నారని అన్నారు .కార్మికులు శ్రమను గుర్తించాలా, కార్మికుల పక్షాన ప్రభుత్వ విధానాలు అవలంబించి చేయాలని, లేని పక్షంలో అన్ని విభాగాల్లో ఉన్న కార్మికుల్ని ఐక్యంగా కలిసి పోరాటానికి సన్నద్ధం చేస్తామని చెప్పేసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాయకులు కె ఆదినారాయణ, సిహెచ్ వెంకటేశ్వర్లు ,టీ వెంకట్రావు ,బి బాలకృష్ణ, శ్యామ్ గణేష్, రవి, ప్రశాంత్, పి విజయ వర్ధన్, అనిల్, రమేష్, భరత్, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి



### సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్
### చీమకుర్తిలో సిపిఎం జిల్లా 13వ మహాసభలు
### ఈ నెల 13, 14, 15 తేదీల్లో నిర్వహణ
### హాజరు కానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు
### మహాసభలు జయప్రదం చేయాలని పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 10)

ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్ల ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. చీమకుర్తిలో సిపిఎం జిల్లా 13వ మహాసభలు ఈనెల 13, 14, 15 తేదీలలో జరుగుతాయని, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఒంగోలు సుందరయ్య భవన్ లో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో సిపిఎం జిల్లా మహాసభల వివరాలను ఆయన వెల్లడించారు. ఈసందర్భంగా సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పోరాటానికి సిపిఎం ఎల్లప్పుడు ముందు ఉంటుందన్నారు. ప్రతి 3సంవత్సరాలకు నిర్వహించే జిల్లా మహాసభలను గెలాక్సీ సిటీ చీమకుర్తిలో ఈనెల 13, 14, 15 తేదీలలో నిర్వహిస్తున్నామన్నారు. గడిచిన కాలంలో పార్టీ సాధించిన ఫలితాలు, భవిష్యత్తు కార్యాచరణను మహాసభలలో ప్రకటిస్తామనన్నారు. ఈనెల 13వ తేదీ మధ్యాహ్నం చీమకుర్తి ఆర్టీసి బస్టాండ్ నుంచి ర్యాలీ,బహిరంగ సభ జరుగుతుందన్నారు. సిపిఎం జిల్లా మహాసభల ప్రారంభ బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కారుసాల సుబ్బరావమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు కె. ఉమా మహేశ్వరరావు పాల్గొంటారన్నారు. ఈనెల 14, 15 తేదీలలో జరిగే ప్రతినిధుల సభలో జిల్లాలో ప్రధాన సమస్యలపై చర్చలు జరుగుతాయన్నారు. నీటి వనరులైన వెలిగొండ ప్రాజెక్ట్, గుండ్లకమ్మ ప్రాజెక్ట్, సంగమేశ్వర ప్రాజెక్ట్, పాలేటిపాడు ప్రాజెక్టను పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు కేటాయించాలని, ఇందుకు ముఖ్యమంత్రిపై జిల్లా ప్రజాప్రతినిధులు ఒత్తిడి తెచ్చి నిధులు సాధించాలని కోరారు. పారిశ్రామికీకరణకు అనుగుణంగా పరిశ్రమలు స్థాపించాలని, కనిగిరి నిమ్జ్, దొనకొండ పారిశ్రామిక కారిడార్ సాధనకు పోరాటాలు చేస్తామన్నారు. ప్రస్తుతం



గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంలో ఉందని, ఆక్వా రంగం కుదేలైందన్నారు. ప్రభుత్వ విధానాలతో చిన్న పరిశ్రమలు దివాళా తీసే పరిస్థితులు ఏర్పడ్డాయని, గ్రానైట్, ఆక్వారంగం, పరిశ్రమల యజమానులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ప్రకాశం జిల్లా ఏర్పడి 52 సంవత్సరాలు పూర్తయినా నేటికి అభివృద్ధికి నోచుకోలేదని, పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని పట్టించుకోవట్లేదన్నారు. వలసలు తీవ్రమయ్యాయమని, వాటిని నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ను పూర్తి చేయాలని, మార్కాపురం వైద్యకళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని ప్రధాన సమస్యలపై మహాసభలలో సుదీర్ఘంగా చర్చిస్తామని, మహాసభలలో పార్టీ శ్రేషులు, ప్రజలు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో సౌర విద్యుత్ అందించేందుకు గౌతమ్ ఆధానీతో చేసుకున్న సెకి ఒప్పందాన్ని ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. 1 యూనిట్ రూ.2.49లకు 25 సంవత్సరాలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నారన్నారు. విద్యుత్ ఒప్పందంతో ప్రమాదం ఉందని, పరిశ్రమలు, ప్రజలు వీటిని వ్యతిరేకించాలన్నారు. స్మార్ట్ మీటర్లు వ్యాపార సంస్థలకు ఏర్పాటు చేస్తున్నారని, తరువాత వినియోగదారుల ఇళ్ళకు బిగిస్తారన్నారు. విద్యుత్ నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలనే ముసుగులో ఈ విధంగా చేస్తున్నారని, ఎస్సి, ఎస్టిలకు ఇచ్చే విద్యుత్ రాయితీ 200 యూనిట్లకు మంగళం పాడతారన్నారు. వ్యవసాయ మోటార్లకు ముందుగానే డబ్బులు చెల్లిస్తేనే విద్యుత్ను సరఫరా చేస్తారన్నారు ఇటువంటి ప్రభుత్వ ప్రయత్నాలను ప్రజలు వ్యతిరేకించాలని, వినియోగదార్ల సంఘాలుగా ఏర్పడి పోరాటం చేయాలన్నారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు సిపిఎం అండగా ఉంటుందన్నారు. ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చినా అంతంత మాత్రంగా నిధులు కేటాయింపులు ఉన్నాయని, సిఎంపై జిల్లా ప్రజాప్రతినిధులు ఒత్తిడి తెచ్చి నిధులు రాబట్టాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ ఈనెల 14, 15 తేదీలలో జరిగే ప్రతినిధుల సభలో 170 మంది పాల్గొంటారన్నారు. 2021లో జిల్లా మహాసభలు జరిగాయని, జిల్లాలో రాజకీయాలలో మార్పు జరిగిందన్నారు. దేశంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉందని, ప్రకాశం జిల్లాకు పరిశ్రమలు, అభివృద్ధి నిధులు ఇవ్వాలన్నారు. జిల్లాలో 180 పాఠశాలలు మూతపడ్డాయని, 1000 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని భర్తీ చేయాలన్నారు. విద్యా వ్యవస్థ మార్పులపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్కె మాబు మాట్లాడుతూ ప్రజా పోరాటాలకు వేదిక అయిన సంతనూతలపాడు నియోజకవర్గంలో సిపిఎం మహాసభలు జరుగుతున్నాయన్నారు. పొగాకు రైతులు,మంచినీరు. వ్యవసాయ భూముల కోసం సిపిఎం పోరాటాలు చేసిందన్నారు. చీమకుర్తిలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల వినియోగం ఆరోగ్య జీవనానికి మార్పు

### జిల్లా జాయింట్ కలెక్టర్ కె కార్తీక్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 10)

మరుగుదొడ్లను వినియోగించుకోవడం గ్రామీణ ప్రజల గౌరవంతో పాటు ఆరోగ్యవంతమైన జీవితాలకు ఆధారమవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ తెలిపారు.ప్రపంచ టాయిలెట్ దినోత్సవ ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ముందుగా ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఇ వెంకట రమణ కార్యక్రమ ఉద్దేశం గురించి వివరించారు. వ్యక్తిగత, సామాజిక మరుగుదొడ్ల వినియోగంపై నవంబర్ 19 నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు జిల్లాలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మరుగుదొడ్లను వినియోగించుకోవడం గ్రామీణ ప్రజల గౌరవాన్ని ముఖ్యంగా మహిళల గౌరవాన్ని కాపాడటమే కాకుండా ఆరోగ్యపరంగా వారి జీవితాల్లో పెనుమార్పులకు కారణమవుతుందన్నారు. పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్ కు మరుగుదొడ్ల వినియోగం పునాది లాంటిదన్నారు. జిల్లాలో బహిరంగ బహిర్భూమికి ఎవరూ వెళ్లకూడదనే లక్ష్యంతో ఉండాలన్నారు. సామాజిక మరుగుదొడ్లను కేవలం నిర్మించడంతోనే సరిపోదని వాటిని సక్రమంగా ఉపయోగిస్తేనే లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ మరుగుదొడ్ల లబ్ధిదారులను, ఉత్తమ సామాజిక శానిటరీ కాంప్లెక్స్ లకు పురస్కారాలు అందజేశారు. ఉత్తమ పురస్కారాలు పొందిన వారు గ్రామంలోని మిగతా వారికి ఇదే రకమైన స్ఫూర్తిని అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ విద్యారమ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీదకు అభినందనలు తెలిపిన చేజర్ల



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, డిశంబర్ 10)

తెలుగుదేశం పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా బీద మస్తాన్‌రావు మంగళవారం అసెంబ్లీలో నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా,అసెంబ్లీలో వారిని కలిసి అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు.

## రోడ్డుప్రమాదాల పై అవగాహన కల్పించిన పోలీసులు

(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 10)

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కంభం పట్టణం సినిమాహాలు సెంటర్ నందు మంగళవారం ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మల్లికార్జునరావు, ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలతో ప్రాణించేటప్పుడు హెల్మెట్లు తప్పకుండా ధరించాలని హెల్మెట్లు వాడడం వలన అనుకోకుండా ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి రక్షించబడవచ్చు అతి అతివేగం చాలా ప్రమాదకరమని కేవలం మీ నిర్లక్ష్యం వలన మీకు ఏదైనా ప్రమాదం జరిగితే ముందుగా నష్టపోయేది మీ కుటుంబ సభ్యులు అని కనుక వాహనాలు తీసుకునే రోడ్లపై వచ్చేటప్పుడు హెల్మెట్లు తప్పకుండా ధరించాలని అలాగే ఈమధ్య సైబర్ నేరాలు ఎక్కువ జరుగుతున్నాయని ఎవరు కూడా సైబర్ నేరగాళ్ల వలలో పడకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులు నేరుగా వరి విత్తే పద్ధతిలో అధిక లాభాలు పొందండి

### వ్యవసాయ అధికారిని బి తిరుమల జ్యోతి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 10)



మండల పరిధిలోని కరేడు- 2 రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతులు వరి విత్తే పద్ధతిలో అధిక లాభాలు పొందడం ఎలా అనే అంశంపై మండల వ్యవసాయ అధికారులు బి తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వరి పొలం అధిక శాతం దమ్ము చేసి నాటు వేస్తారు అయితే మీరు సకాలంలో చెరువులకు చేరకపోవడం, కూలీల కొరత, అధిక రేట్లు, ఇతర ఖర్చుల వల్ల వరి సాగు గిట్టుబాటు కానీ పరిస్థితి. ఈ సమస్యలకు పరిష్కారంగా నిలుస్తోంది దమ్ము చేయకుండా నేరుగా వరి ని సాగు చేసే పద్ధతి ఈ పద్ధతిలో వరి సాగు చేసిన రైతులు తక్కువ ఖర్చుతో అధిక, అధిక ఆదాయాన్ని పొందవచ్చు. ఈ సాగు విధానాన్ని ఏరోబిక్ పద్ధతి లేక ఎద పద్ధతి అని అంటారు. నేరుగా వరి విత్తే పద్ధతిలో ప్రధాన సమస్య కలుపు. ఈ రోజుల్లో మార్కెట్లో రకరకాల కలుపు మందులు అందుబాటులో ఉన్నాయి. నేరుగా వరివిద్య పద్ధతిలో ఎకరానికి సన్నగింజ రకాలు అయితే ఎనిమిది కిలోలు, దొడ్డు గింజ రకాల అయితే 10 కిలోలు, వెద జల్లే పద్ధతిలో అయితే 12 కిలోలు వాడుకోవాల్సి ఉంటది. ఎరువులు విషయానికొస్తే ఒక బస్తా డి ఏ పి 15 కేజీల పొటాషిరువులు ఆఖరి దుక్కిలో వేసుకోవాలి. యూరియాను 15 రోజులకి 40 కేజీలు ,పిలక దశలో 40 కేజీలు ,చిరు పొట్ట దశలో 40 కేజీలు వేసుకోవాలి. నీటి యాజమాన్యానికి వస్తే 25- 30 రోజుల నుండి దమ్ము చేసి నాటిన వరి పొలం వలె నీటిని నిల్వ కట్టుకోవచ్చు. కలుపు నివారణకు 24 నుండి 48 గంటల్లో 1.2 పెండిమిథాలిన్80 పైరాజోసల్ఫురన్ ఇథైల్ పిచికారి చేయాలి.20 రోజుల వయసులో 8గ్రాములు మెటసుఫ్యూరన్ ఇథైల్‌ంక్లోరోమూరాన్ ఇథల్ 8గ్రామ,ఎకరా పిచికారి చేయాలి. ఈ పద్ధతిలో మామూలుగా దమ్ము చేసి నాటు వేసుకునే వరి కన్నా చీడపీడల సమస్య చాలా తక్కువ, రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి నికర ఆదాయం పొందడానికి ఈ వెదజల్లే పద్ధతి రైతులకు చాలా లాబదాయకం.



## 21వ డివిజన్‌లో రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు పరిశీలించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 10)





నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్లలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లు దెబ్బదనడం వల్ల ఏర్పడ్డ గుంతలను నారా చంద్రబాబు నాయుడు త్వరితగతిన రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని 21వ డివిజన్‌లో రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 26 డివిజన్లలో సీసీ రోడ్డు, బిటి రోడ్డు లలో 500 పైగా పాట్ హోల్స్ లను గుర్తించామన్నారు. ప్యాచ్ వర్క్ పనులు కోటి 15 లక్షల రూపాయలతో పనులను గత వారం నుండి ప్రారంభమయ్యాయని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్లలో రోడ్ ప్యాచ్ వర్క్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి, ఈ పనులను స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జీలు, నాయకులు, అధికారులతో సమన్వయం చేసుకొని నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తిచేయవలసిన బాధ్యత అందరిపై ఉందని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. వచ్చే పది రోజుల్లో రోడ్డు ప్యాచ్ వర్క్ పనులన్నీ కూడా పూర్తి చేస్తాం. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేస్తామని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ,సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను రెండు కళ్ళులా రాష్ట్రాన్ని ముందుకు నడుపుతున్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , రూరల్ నియోజకవర్గ ప్రజలకు రోడ్లు, డ్రైన్‌లు,మౌళిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నారని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంటే సాయి బాబా, 20వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్, టిడిపి నాయకులు చాన్ బాషా, ఖాదర్ బాషా, దారా మల్లి, గంటా డేవిడ్, నవీన్, ప్రకాష్, రహీమ్, రాజా, శ్రీనయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన గంటా రామానాయుడు, ఒంగోలు చెన్నకేశవ స్వామి డైరెక్టర్ కరేటి కిరణ్ కుమార్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 10)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదర్శాలు, ఆలోచన విధానాలకు నచ్చి చేరినటువంటి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ప్రకాశం జిల్లా వైసీపీ మాజీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గంటా రామానాయుడు, ఒంగోలు చెన్నకేశవస్వామి డైరెక్టర్ కరేటి కిరణ్ కుమార్ మంగళవారం వైసిపిని వీడి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారి చేతుల మీదుగా జనసేన కండువాలు కప్పించుకొని నుంచి జనసేన పార్టీ అభివృద్ధికి బాలినేని శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జనసేన పార్టీని రాష్ట్రంలో, ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు ఇరువురు తెలిపారు.

## బందిల బాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, డిసెంబర్ 10)

మండలంలోని కంచరపాలెంలో ఇటీవల మృతి చెందిన వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు బందిల బాలయ్య కుటుంబ సభ్యులను ఆంధ్రరాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామి మంగళవారం కంచరపాలెంలోని ఆయన స్వగృహం వద్ద పరామర్శించి ఓదార్చి, ధైర్యంగా ఉండాలని తెలిపారు. సమాజంలో సమానత్వం,పేదల పక్షపాతిగా,అభివృద్ధి కోసం అనునిత్యం తపన పడ సేవలందించిన గొప్ప రాజకీయ నాయకుడు బందిల బాలయ్య అని నారాయణ స్వామి కొనియాడారు. సత్యవేడులో నేను రాజకీయం చేసే సమయంలో బాలయ్య నా వెంట నడిచారని, అన్నిరకాలుగా సహకరించారని,సత్యవేడు రాజకీయాల్లో మంచి చొరవ చూపిన వ్యక్తి అని ఆయన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అలాంటి వ్యక్తి మరణం బాధాకరమని అన్నారు.బాలయ్య కుమారులు బందిల కుమార్, బందిల సురేష్, కుమార్తె షర్మిలమ్మ ను పరామర్శించి ధైర్యం గా ఉండాలని ఓదార్చారు.ఆయన వెంట పార్టి నాయకులు చిన్న,హరిబాబు రెడ్డి, శ్యామలమ్మ, ఎతిరాజులు, ప్రతాప్,శిబి చక్రవర్తి, కుప్పయ్య,ప్రతాప్ ఇతర నేతలు ఉన్నారు.

# కిట్స్‌లో కమ్యూనికేషన్ నైపుణ్యాల పై సెమినార్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిశంబర్ 10)

ఇంజనీరింగ్ క్లాస్ రూమ్‌లో బోధనా వ్యూహాలు,సమర్ధవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలపై సెమినార్ ,విజయానికి రోడ్ మ్యాప్ పై కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఒక్క రోజు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. స్థానిక కిట్స్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఇంజనీరింగ్ క్లాస్ రూమ్‌లో బోధనా వ్యూహాలు, సమర్ధవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలపై సెమినార్ ,విజయానికి రోడ్ మ్యాప్ పై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం, మొదటి సంవత్సరం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై సెమినార్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య తెలియజేశారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో రిసోర్స్ పర్సన్‌గా డాక్టర్ ఎస్ కే సలీం బాబు పాల్గొన్నారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం గురించి మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయునిగా క్లాస్ రూమ్ లో మనం ఏ విధంగా వ్యవహరించాలి, విద్యార్థినీ విద్యార్థులకు మనకు ఉన్న సంబంధం గురించి, మనం బోధించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మనం బోధించే విధి విధానం, మనం బోధించే ప్రతి విషయం కూడా విద్యార్థిని విద్యార్థులకు ఏ విధంగా అందుతుంది, అలానే మనం ఉపాధ్యాయ వృత్తిలో ఏ విధంగా నడుచుకోవాలి గురించి వివరించారు. ఈ సమర్ధవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలపై సెమినార్ కు రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ పి వై నవీన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ పూణే పాల్గొన్నారు. ఈ సెమినార్ నిమిత్తం మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థి కూడా కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించాలని, మనం ఏదైనా జాబ్ గురించి ఆలోచించాలంటే ముందు మనకి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలని, ఈ కాలంలో కమ్యూనికేషన్ స్కిల్స్ లేనిది ఎటువంటి జాబ్ మనం సాధించలేము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్,వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే రమణారెడ్డి, ఏ అమృతవల్లి , పి మనోహర్, పి. హరిత, జి. వెంకటేశ్వర్లు ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్‌విఎస్‌ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలపై హింసను అరికట్టాలి

### కనిగిరి డివిజన్ ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిసెంబర్ 10)

మహిళలపై జరిగే హింసను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కనిగిరి డివిజన్ ఆర్‌డిఓ కేశవర్ధన్ రెడ్డి సూచించారు. అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం పోలీస్ శాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ, గుడ్ హెల్ప్ ఎన్‌జిఓ ఆధ్వర్యంలో కనిగిరి డివిజన్ కార్యాలయంలో అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌డిఓ కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలమైన మహిళా మూర్తిని గౌరవించుకోవాల్సిన అవసరం సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళా రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు తెచ్చినా అనేక చోట్ల లైంగిక వేధింపులు, అత్యాచార ఘటనలు జరగడం బాధాకరమన్నారు. మహిళా హింస నివారణపై పురుషులతో పాటు గృహహింస ను అరికట్టడానికి మహిళలకు అవగాహనా సదస్సులు నిర్వహిస్తే మరిన్ని మంచి ఫలితాలు వస్తాయన్నారు. మహిళా సాధికారత,బాల్య వివాహల నిర్మూలన, మహిళా చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించేందుకు మరింత కృషి జరగాల్సిన అవసరం ఉందన్నారు.కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, సీడీపీఓ సరోజిని మాట్లాడుతూ వేధింపులు, హింసకు బలౌతున్న మహిళలు నిర్భయంగా ముందుకు వచ్చి మహిళల రక్షణకు నిర్ధేశించిన విభాగాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కనిగిరి సి.ఐ ఖాజావలి మాట్లాడుతూ గృహహింస, లైంగిక వేధింపులు, లింగ వివక్ష సైబర్ బాధితులు పోలీస్ ఫోన్ 100,అత్యవసర సమీకృత ఫోన్ నెంబర్ 112 కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.మహిళలు,బాలికల పై జరుగుతున్న హింస, దోపిడీ, అత్యాచారాలు, లైంగిక వేధింపులను వ్యతిరేకిస్తూ మహిళా హక్కుల పరిరక్షణ, సాధికారతకు భరోసాగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్స్ సుమతి మల్లేశ్వరి, ధనలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్ కరాటి మాస్టర్ రాజేష్, పోలీస్ సిబ్బంది,ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఉలవపాడులో రెవెన్యూ సదస్సు 39 అర్జీల స్వీకరణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 10)

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు మంగళవారం మండల తహసీల్దార్ వి. లావణ్య ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు రైతులు పట్టాదారుల పాస్ పుస్తకాల సంబంధించి మరియు పొలాలకు హద్దుల సర్వే గురించి 39 అర్జీలను లిఖితపూర్వకంగా రాసి మండల తహసిల్ తాసిల్దార్ కు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అర్జీలక సంబంధించి పై స్థాయి రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తానని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వీరయ్య, మండల సర్వేయర్, వీఆర్వో పవన్ కుమార్ ఎంపీటీసీ డి. యలమందమ్మ, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## వరదయమ్మ నగర్‌లో 8 ఎకరాల భూమి పై టిడిపి నాయకుల వినతి పత్రం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 10)

ఉలవపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్.111, 112, 115 గల వరదాయమ్మ నగర్ ఏక ప్రదేశంలోని, సుమారు 8 ఎకరాల భూమిని దేవాదాయ ధర్మాదాయ శాఖ వద్ద నుండి ది ఉలవపాడు మజ్దూర్, డ్రైవర్స్, క్లీనర్స్, వర్క్ ఇన్స్పెక్టర్స్ అసోసియేషన్ వారు కొనుగోలు చేసి దాదాపు 143 ప్లాట్లు గా విభజించి క్రయ, విక్రయాలు జరిపినారు. అప్పటి నుండి ఆ ఫ్లాట్లకు రిజిస్ట్రేషన్ జరుగుతూ ఉండేది. దాదాపు 2015 వరకు ఈ ప్రక్రియ కొనసాగింది. తర్వాత కాలంలో సింగరాయకొండ రిజిస్ట్రేషన్ ఆఫీస్ వారు ఈ ప్లాట్లకు సంబంధించి రిజిస్ట్రేషన్స్ నిలిపివేశారు. ఈ ప్లాట్లుని కొనుగోలు చేసినవారంత పేద, మధ్యతరగతి కుటుంబాల వారు.

రిజిస్ట్రేషన్ ఆగిపోవడం వలన క్రయ, విక్రయాలు ఆగిపోవటమే కాకుండ కొత్తగా ఇల్లు నిర్మించుకునే వాళ్ళు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున దేవాదాయ శాఖ వారు విక్రయించిన స్థలాన్ని పై మూడు సర్వే నెంబర్లు నుండి విభజించి. భిన్నాలుగా ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి పంపిస్తే సమస్య పరిష్కారం అవుతుందని, దీనివలన దాదాపు 150 కుటుంబాలు ఇబ్బందులు నుండి బయటపడతారని అర్జీ రూపంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచు పోగు వాసు, కందుకూరు నియోజకవర్గ కల్చరల్ సెల్ ప్రధాన కార్యదర్శి చింతల సింగయ్య, సీనియర్ నాయకులు చింతల కిరణ్ పాల్గొన్నారు.

## బీద మస్తాన్‌రావు, సానా సతీష్‌లకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 10)

అసెంబ్లీ నందు తెలుగుదేశం పార్టీ తరపున రాజ్యసభ సభ్యులుగా ఎంపికైన బీద మస్తాన్‌రావు, సానా సతీష్‌లు నామినేషన్లు వేస్తున్న సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కలిసి బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు.

# మర్రిపాడుకు సోమశిల జలాలు తరలించేలా చర్యలు

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 10)



ఆనం సంజీవరెడ్డి సోమశిల హై లెవెల్ కెనాల్‌ను పూర్తిచేసి మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలానికి సోమశిల జలాలు తీసుకొచ్చేందుకు దృఢ సంకల్పంతో పనిచేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం మర్రిపాడు మండలంలోని పొంగూరు రిజర్వాయర్ ను రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి ఆనం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2026 మార్చిలోగా ఆనం సంజీవరెడ్డి సోమశిల హై లెవెల్ కెనాల్ మొదట విడత పనులను పూర్తి చేసి పడమటి నాయుడు పల్లి, పొంగూరు, ఇసుకపల్లి, పెగళ్లపాడు రిజర్వాయర్ పనులను పూర్తి చేసి సోమశిల జలాలను తరలించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. ఈ ప్రాంతంలో గత పది సంవత్సరాలుగా పనిచేసిన పాలకులు ఈ రిజర్వాయర్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వంలో ఈ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు సోమశిల పర్యటన వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హై లెవెల్ కెనాల్ పనులకు నిధులను మంజూరు చేసి పనులు ప్రారంభించమని ఆదేశాలు ఇచ్చారని, ఈ సందర్భంగా రైతాంగం తరపున ముఖ్యమంత్రికి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సుమారు 11 సంవత్సరాల తర్వాత తిరిగి రిజర్వాయర్ పనులను మొదలుపెట్టనుండడంతో ఈ ప్రాంత రైతాంగంలో ఆశలు చిగురిస్తున్నాయని, వారి కలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని మంత్రి చెప్పారు. సోమశిల జలాశయం నుంచి ఐదు టీఎంసీల నీటిని పొంగురు రిజర్వాయర్ కు విడుదల చేయాలని రైతులు పదే పదే విజ్ఞప్తి చేశారని, వారి విజ్ఞప్తులన్నీ పరిష్కారమయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. గతంలో 1680 కోట్లతో ఆనం సంజీవరెడ్డి సోమశిల హై లెవెల్ కెనాల్ ప్రాజెక్టు మంజూరు చేశారని, 60 శాతం పనులు పూర్తయ్యాయని, కొంతమేర భూ సేకరణ కూడా జరిగిందన్నారు. సంక్రాంతి నుంచి పనులను పూర్తిస్థాయిలో మొదలు పెట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారని మంత్రి స్పష్టం చేశారు. పొంగూరులో 1300 ఎకరాల భూసేకరణలో చాలా వరకు పూర్తయిందని, 283 ఎకరాలు మాత్రమే భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. త్వరలోనే చుక్కల భూములు, ఇతర భూ సమస్యలను పరిష్కరించి భూసేకరణ వేగవంతం చేస్తామన్నారు. అలాగే వెలిగొండ రెండవ టన్నెల్ కూడా పూర్తయితే ఉదయగిరి, ఆత్మకూరు పరిధిలోని సుమారు 44 వేల ఎకరాలకు సాగునీరు లభిస్తుందని, ఏ ఎస్ ఆర్ హై లెవెల్ కెనాల్, వెలుగొండ ప్రాజెక్టులు పూర్తయితే మెట్ట ప్రాంత ప్రజల తాగు, సాగునీటి కష్టాలు తొలగి ఈ ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందని మంత్రి ఆకాంక్షించారు. ఇది రైతు ప్రభుత్వమని, రైతులకు అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పునరుద్ఘాటించారు.తొలుత ఇరిగేషన్ శాఖ అధికారులతో మంత్రి భూసేకరణ, నిధులు విడుదల పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఈ రాధాకృష్ణమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శీనా నాయక్, ఇరిగేషన్ ఈఈలు శ్రీనివాసరావు, ఆర్ వెంకటేశ్వర్లు, డిఈ వెంకటేశ్వర్లు, రైతులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# వైకల్యం శరీరానికే కాని మనస్సుకు కాదు మేయర్ గంగాడ సుజాత









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 10)

వైకల్యం శరీరానికే కాని మనస్సుకు కాదని అంతకంటే తెలివికి కాదని మేయర్ గంగాడ సుజాత అన్నారు.నగరంలోని మెప్మా కార్యాలయంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించారు. విభిన్నప్రతిభావంతులను గతంలో వేరుగా చూసేవారని ప్రస్తుత పరిస్థితుల్లో వారికి విద్యాబుద్దులు నేర్పడం ద్వార వారు సకలాంగులకు దీటుగా అన్ని రంగాలలో నిలుస్తున్నారని మేయర్ అన్నారు. ఎంతో మంది నేడు ఐ.ఏ.ఎస్.లుగా డాక్టర్లుగా ఉన్నారని తెలివితేటలు ఉంటే సాద్యం కానిదేలేదన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో రిజర్వేషన్ల ప్రకారం ఉద్యోగనియామకాలు జరుగుతున్నాయన్నారు .ప్రభుత్వం అన్నివిధాలుగా తోడ్పాటు అందిస్తుందని మేయర్ వివరించారు.ఇంతచేసినా ఎక్కడో కొంత కొరవ ఉంటుందని ఆకోరవను తీర్చేందుకు తనవంతు తోడ్పాటు అందిస్తానన్నారు.హక్కులు కాపాడుకోవడం మీభాద్యతఅని అన్నారు.విభిన్న ప్రతిభావంతులు దుఖాణాలు పెట్టుకొనే వారికి నగరపాలక సంస్థ నుంచి వంద దుఖాణాలు ఇప్పిస్తాని మేయర్ తెలిపారు.ఒంగోలు మెప్మాపరిధిలో విభిన్న ప్రతిభావంతుల పొదుపు సంఘాలు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పి.డి తేళ్ల రవికుమార్ తెలిపారు.గతంలో ఉన్న గ్రూపులను పునరుద్దరించి పట్టణ సమాఖ్యను ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. బ్యాంకు రుణాలు వడ్డీలు చెల్లించాల్సి ఉంటుందని కార్పొరేషన్ రుణాలలో సబ్సీడీలు వస్తాయి కాబట్టి ఎస్సీ, ఎస్టీ,బిసి,మైనార్టీ కార్పోరేషన్ల రుణాలు ఇచ్చిన తరువాత మిగిలిన వారికి బ్యాంకు రుణాలు ఇప్పించడం జరుగుతుందన్నారు.సకలాంగులకంటే బిన్నంగా తమ ప్రతిభను వినియోగించుకొని విభిన్నప్రతిభావంతులు అనేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు.ఈసందర్భంగా ఎం.పి.ఐ. కె రామచంద్రరావు,ఆర్టీసి డి.ఎం. శ్రీనివాసరావు,నైపుణ్యాభివృద్ది అధికారి రవియాదవ్, స్టెప్ సి.ఇ.వో. శ్రీమన్నారాయణ లు వారి వారి శాఖల్లో అమలు చేస్తున పధకాలు వివరించారు.కార్యక్రమంలో భాగంగా విభిన్నప్రతిభావంతులకు రుణ మంజూరు పత్రాలు అందజేశారు. దోస్తీ ఫౌండేషన్ ఛైర్మెన్ మహబూబ్ బాష సమకూర్చిన దుప్పట్లును పంపిణీ చేశారు. విభిన్న ప్రతిభావంతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు నిధులు మంజూరు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 10)

మండలంలోని తంగిరాల పల్లి పంచాయతీలో తమడ పల్లె గ్రామంలో సోమవారం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో గ్రామానికి సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు కృషితో గ్రామానికి సిసి రోడ్డును మంజూర చేశారని టిడిపి నక్క శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగానే గ్రామంలో ఏళ్ల తరబడి రోడ్డు లేక ఇబ్బం దులు పడుతున్న ప్రజలు ఎరీక్షణ బాబు దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి గ్రామంలో ప్రజలు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే సిసి రోడ్డుకు నిధు లు మంజార్ చేశారు. తమ్మడపల్లె గ్రామానికి దాదాపుగా 10 లక్షల రూపాయలు ని ధులు మంజూర చేసినట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా భూమి ప జ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు నక్కా శ్రీను, జిల్లా బీసీలు మీడియా కోఆర్డినేటర్ తోకలు ఎల్లయ్య, ఇంజి నీరింగ్ అసిస్టెంట్ బాలాజీ నాయక్, గుమ్మా చిన్న గంగరాజు, మండల బీసీల అధ్యక్షులు కన్నెబోయిన సుబ్బయ్య, పిన్నిక వెంకటశేషయ్య, పిన్నిక సుబ్బారావు, కుర్రా తిరుమలయ్య, పోటు శ్రీను, తోకల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న మిరప పంటలను పరిశీలించిన ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌చార్జి, డిసెంబర్ 10)

మంగళవారం మండలంలోని నికరంపల్లి, పెద్దనాగులవరం గ్రామాల యందు ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు గారి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న పంటను రైతులతో కలిసి పరిశీలించి, కత్తెర పురుగును గమనించడం జరిగింది. దాని నివారణకు ఇమామేక్టిన్ బెంజోయెట్ 100 గ్రాములు, లేదా క్లోరాన్ ట్రినిపోల్‌ఏ60 ఎంఎల్ ఒక ఎకరమునకు పిచికారీ చేసుకోవాలని వివరించారు. తదుపరి నికరంపల్లి, పెద్ద నాగులవరం గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించి రబీ సీజన్ 2024-25 యందు రైతులు వేసిన అన్ని పంటలను రైతుసేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేపించుకోవలని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా శనగ, మిరప, మొక్కజొన్న, జొన్న, మినుము, మిరప పంటలను సాగు చేసిన రైతులు బీమా చేపించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ ఓబయ్య ,నికరంపల్లి, పెద్దనాగులవరం వీ.ఏ.ఏ లు గణేష్ సాగర్, నవ్యభారతి, రైతులు పాల్గొన్నారు.

## మోహన్‌బాబు మీడియా మిత్రులపై దాడి దారుణం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 10)

సినీ నటుడు మోహన్ బాబు మీడియా మిత్రులపై దాడి చేయడం దారుణమని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు మంగళ'వరం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. మోహన్‌బాబు కుటుంబ కలహాలలో మతిస్థిమితం కోల్పోయి మీడియా పై దాడి చేయడం దారుణమన్నారు. పోలీసు వారు వెంటనే మోహన్ బాబు పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మోహన్‌బాబు కుటుంబంలో జరుగుతున్న కలహాలపై వార్తలను కవర్ చేయటానికి విధి నిర్వహణలో మోహన్ బాబు ఇంటికి వెళ్లిన మీడియా మిత్రులపై బాహాటంగా దాడి చేయటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. పత్రికా విలేకరుల స్వేచ్ఛను హరించే అధికారం మోహన్ బాబుకు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు.

## వయస్సుతో పాటు వంట్లో కొవ్వు పెంచుకుని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు

### వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి పై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, డిసెంబర్ 10)



ఏపీలో ఏ2 గ్యాంగ్ అటు ఓడరేవులు, ఇటు రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులు, భూకబ్జాలతో చెలరేగిపోతోందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.అక్రమాలు, అరాచకాలతో ఏ2 నుంచి 1గా మారుతున్న ఆయనకు వయస్సుతో పాటు వంట్లో ఫాట్ కూడా ఎక్కువైపోతోందని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై మండిపడ్డారు.సీఎం చంద్రబాబు నాయుడు గురించి ఆయన చేస్తున్న వ్యాఖ్యలతో ఇంకా బయట ఎలా ఉన్నారో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. ఒక రోజేమో తిరుమల వెంకటేశ్వర స్వామి పింక్ డైమండ్ చంద్రబాబు నాయుడి ఇంటి దొడ్లో, పెరట్లో ఉందని మాట్లాడాడు. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చింది..పింక్ డైమండ్ అనేది టీటీడీకి లేదని ఈఓ స్పష్టం చేశారు. అప్పుడు ఎవర్ని బొక్కలో వేయాలి. ఓ వైపు అరబిందో ఫౌండేషన్ పేరుతో దోపిడీ, మరోవైపు విశాఖలో భూకబ్జాలు చేసిన ఏ2లో వయస్సుతో పాటు ఫాట్ కూడా పెరుగుతోంది.ఆ కొవ్వు ఎక్కువై చేస్తున్న పనులతో మొన్న కూడా మరో కేసులో ఏ2గా బుక్ అయ్యాడు. కాకినాడ ఓడరేవు ద్వారా రేషన్ బియ్యం అక్రమ ఎగుమతుల్లోనూ ఏ2 హ్యాండే..ప్రతి అక్రమ వ్యవహారంలోనూ ఆ-యన పాత్రే.ఏ2కి సంపాదించింది సరిపోవడం లేదు..జగన్ రెడ్డితో కలిసి 16 నెలలు జైల్లో ఉండి దోపిడీలో మరింత అనుభవం సంపాదించాడు. ఒక్క పింక్ డైమండ్ కేసులోనే ఏ2ని బొక్కలో వేయవచ్చు..మా ప్రభుత్వం ఇంకా ఎందుకు వదిలేస్తుందో అర్థం కావడం లేదు. విజయసాయి రెడ్డి అడ్డగోలు వాగుడును మేం జీర్ణించుకోలేక పోతున్నాం..డీజీపీ ఏం చేస్తున్నారో. ఇటువంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించకూడదు.విజయసాయి రెడ్డి బతుకంతా అవినీతి, దోపిడీ, అరాచకం.అటువంటి వాడు ఓ ముఖ్యమంత్రిని మర్యాదలేకుండా క్రూరంగా మాట్లాడుతుంటే ఎందుకు సహించాలి. విజయసాయిరెడ్డి స్వగ్రామం మా సర్వేపల్లి నియోజకవర్గంలోని తాళ్లపూడి..కానీ ఆయన ఎవరికీ తెలియదు..ఒక్క ఏ2గా మాత్రమే తెలుసు.విజయసాయి రెడ్డి రాజకీయ పరిచయమే ఏ2గా జరిగింది.అటువంటి చరిత్ర కలిగిన ఏ2ని పోలీసులు ఉపేక్షించాల్సిన అవసరం లేదు.చట్టప్రకారం అతనిపై చర్యలు తీసుకోవాలి.సోషల్ మీడియాలో చెలరేగిపోతున్న వారిపై పోలీసులు ఇప్పటికే చర్యలకు ఉపక్రమించారు..మరి ఏ2కి మినహాయింపు ఎందుకోనని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు.

## దేశంలో విద్యుత్ వాహనాల పెంపు పై పార్లమెంటులో మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 10)

దేశం, ఆంధ్రప్రదేశ్ లో గత 5 సంవత్సరాలలో విద్యుత్ వాహహనాల ఉత్పత్తి, పెంపుదల పథకాలు, స్థాపించిన ఫ్యాక్టరీలు, కేటాయించిన, వాడిన నిధులు, లబ్దిదారులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర భారీ పరిశ్రమలు శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామి సమాధానమిస్తూ భారత ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సంఘం అందజేసిన రాయితీల ప్రకారం దేశంలో 2019-20 లో 177.50 వేలు, 2020-21లో 143.04 వేలు , 2021-22 లో 462.74 వేలు, 2022-23 లో1,203.48 వేలు, 2023-24 లో 1,682.03 వేలు ప్రయాణీకుల, వాణిజ్య, మూడు చక్రాల మరియు రెండు చక్రాల విద్యుత్ వాహనాలు ఉత్పత్తి అయ్యాయని తెలిపారు. దేశంలో గత 5 సంవత్సరాలలో 2 ఉత్పత్తి అనుబందిత ప్రోత్సాహ పధకాల క్రింద రూ. 44,038 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని మరియు ప్రయాణీకుల విద్యుత్ వాహనాలు తయారీ పథకం క్రింద దిగుమతి చేసుకొనే వాహనాలకు 15 శాతం కస్టమ్స్ సుంకం తగ్గించబడిందని తెలిపారు. దేశం మొత్తంలో 257 తయారీ యూనిట్లు వుండగా, ఆంధ్రప్రదేశ్‌లో 4 యూనిట్లు వున్నాయని తెలిపారు. దేశీయ ఉత్పత్తుల కొనుగోళ్ళను ప్రోత్సహించుటకు కేంద్ర భారీ పరిశ్రమలు శాఖ తరచుగా ప్రచార కార్యక్రమాలను, సంప్రతింపులను, సమావేశాలను నిర్వహిస్తుందని, 2024లో 5 ప్రధాన సమావేశాలను నిర్వహించిందని కేంద్ర మంత్రి తెలిపారు.

## సంక్షేమ హాస్టల్లో సన్నబియ్యం అమలు చేయాలి

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 10)

రాష్ట్ర సచివాలయం అమరావతిలో సంక్షేమ హాస్టల్లో సన్నబియ్యం అమలు చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని కలిసి వినతి పత్రం ఇచ్చారు విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్. రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా విటమిన్లతో కూడిన బియ్యాన్ని సంక్షేమ హాస్టళ్లకు అందిస్తుందని మంచి పోషణ అందించేదని సంక్షేమ హాస్టల్ అభివృద్ధి లక్ష్యంగా కోటమీ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని సంక్షేమ హాస్టల్లో దుప్పట్లో పంపిణీ చేశామని, కచ్చితంగా సన్నబియ్యం కూడా పరిశీలిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత జాగృతి కోఆర్డినేటర్ రెబ్బవరపు ప్రేమ్ కుమార్ ,నాగార్జున యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ కన్వీనర్ తోడిచర్ల శ్యామ్,మాలమహానాడు బత్తుల సుబ్బయ్య, గంధం బెంజిమాన్, రాచపూడి ,బాబు తదితరులు పాల్గొన్నారు.

## కంది పంటను పరిశీలించిన ఏవో వెంకటేష్

(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, డిశంబర్ 10)

మండలలోని వేమవరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలనుసరించి వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగిందని మద్రిపూడి మండల వ్యవసాయ అధికారి సి హెచ్ వెంకటేష్ తెలిపారు.వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలోనే అవగాహనతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. వేమవరం గ్రామంలో క్షేత్రస్థాయిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కంది పంటలల్లో రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అలాగే రబీ కాలం 2024-25 సంవత్సరం ప్రస్తుతం శనగ,పొగాకు, వరి,మిరప, మినుము, బొబ్బర్లలు వంటి పంట సాగు చేసే రైతులు ఈ పంట నమోదు తప్పని సరి చేయించుకోవాలని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన 2024-25 రబీ పంటలు అయినటు వంటి శనగ, వరి, మినుము, మొక్కజొన్న, జొన్న, మిరప వంటి ప్రభుత్వం నిర్ణయించిన ప్రీమియం ధర చెల్లించి పంట ఇన్సూరెన్స్ ను మీ సేవా మరియు కామన్ సర్వీస్ సెంటర్ల నందు డిసెంబర్ 15 వ తేదీ లోపు పంట ఇన్సూరెన్స్ కట్టుకోవాలని సూచించారు. అలాగే వ్యవసాయ, అనుబంధ శాఖలు వారు కూడా సంబందించిన సమాచారం రైతులకు అవగాహనా చేశారు. ఈ ముఖ్య కార్యక్రమంలో ఉద్యానవన శాఖ విస్తరణ అధికారిని ధనలక్ష్మి,గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఏ. స్వాతి,పశు సంవర్తక శాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.






## ఖైదీలకు అవగాహన సదస్సు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 10)

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జైలులోని ఖైదీలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి భారతి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ శ్యాంబాబు విచ్చేసి జైలులోని ఖైదీల సదుపాయాలని పరిశీలించారు. అనంతరం అవగాహనా సదస్సులో పాల్గొని మానవ హక్కులు వాటి పరిరక్షణ గురించి వివరించడం జరిగింది. జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ జైలులో ఉన్న ఖైదీలకు అయినను వారికి ఉన్న అన్ని హక్కులు కల్పించడానికి న్యాయస్థానాలు సహకరిస్తాయన్నారు. ఖైదీలకు ఆహారము, మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం, వారి కుటుంబ సభ్యులను కలవడానికి ములాఖాత్ సదుపాయం వాటివి ప్రభుత్వము వారు కల్పించారని వివరించారు. గౌరవ సెక్రటరీ, న్యాయ సేవాధికార సంస్థ, ఒంగోలు వారు మాట్లాడుతూ అవసరమున్న ఖైదీలకు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామన్నారు. జిల్లా జైలు, ఒంగోలులో ఏర్పాటు చేసి ఉన్నా గ్రంధాలయం లో ఎన్నో రకాల పుస్తకములు అందుబాటులో ఉన్నాయని అవి చదువుకొని జీవితమును మంచి మార్పునకు దోహదపడే లా ఉపయోగించుకోవాలని ఆయన ఖైదీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు పర్యవేక్షణాధికారి (ఇన్చార్జి), వి రమేష్, శ్రీనివాసరావు, జైలు మెడికల్ ఆఫీసర్ బ్రహ్మ తేజ, చీఫ్ హెడ్ వర్డర్ అర్జున్‌రావు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారాయణ








(షణ్ముఖ వెలుగు, అమరావతి, డిశంబర్ 10)

ఎన్డీయే రాజ్య సభ సభ్యుల నామినేషన్ కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్, బీజేపీ నుంచి ఆర్ కృష్ణయ్య నామినేషన్ దాఖలు చేశారు. ఈ ముగ్గురు అసెంబ్లీలో నామినేషన్ వేశారు.

# వైడిపాడు, చెట్లమిట్టలో పొలం పిలుస్తోంది




(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 10)

మండలంలోని వైడిపాడు, చెట్లమిట్ట రైతు సేవా కేంద్రాల, రైతు పొలాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అయిన కె బుజ్జి బాయి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా ఈ పంటను నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన గురించి రైతులకి వివరంగా చెప్పారు. ప్రధానమంత్రి ఫసల భీమ యోజన వలన రైతులకి తుఫాన్లు, కరువులు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించడం.వాతావరణ అంశాల ఆధారముగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం. ఎంపిక చేసిన పంటలను సాగుచేస్తూ నిర్ణీత సమయం లో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ బీమా పథకములో చేరడానికి అర్హులే అని తెలిపారు. ఈ పథకం ఆఖరి తేదీ డిసెంబర్ 15 న ముగుస్తుంది. ఈ పథకంలో పెద్దారవీడు మండలంలో ఇప్పటివరకు రైతులు 2,607 మంది నమోదు చేసుకున్నారు. అదేవిధంగా మిరప పంటను సందర్శించి మిరపలో ఎక్కువగా పూత పురుగు ( మిడ్జ్ ఈగ) , కాయ తొలిచు పురుగులను గమనించడం జరిగింది.

**పూత పురుగు (మీడ్జి ఈగ):** ఈ పురుగు ఆశించిన మొక్కలు కాయలు ముడుచుకొని పోయి పూర్తిగా అభివృద్ధి చెందకుండా వంకరగా మారుతాయి. తల్లి పురుగు దోమ వలే ఉండి పసుపు గోధుమ రంగులో ఉంటాయి. ఈ పురుగు నివారణకు వేప నూనె 15,00పీపీఎం , 3 ఎంఎల్ లేక ఫ్రిప్రోనిల్ 2 ఎంఎల్‌లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కాయ తోలుచు పురుగులు:** ఈ పురుగు నివారణకు బంతి, ఆముదం మొక్కలను ఎర్ర పంటగా వెయ్యాలి. లద్దె పురుగు నివారణకు ఐదు కిలోల తవుడు, 500 గ్రాముల కర్బరిల్, 500 గ్రాముల బెల్లంతో తగినంత నీటిని కలిపి చిన్న చిన్న ఉండలు చేసి చేలల్లో సమానంగా చలితే నెలలలో దాగివున్న పురుగు రాత్రులందు బయటకు వచ్చి తినటం వలన చనిపోతాయి. స్పైనోసాడ్ 0.25 ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నివారించవచ్చని చెప్పారు.

# మొక్కలతోనే మానవ మనుగడ

### సంపూర్ణ ఆరోగ్యం మన హక్కు

### మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిసెంబర్ 10)



మొక్కలతోనే మానవ మనగడ సాధ్యం అని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు అన్నారు.మంగళవారం కనిగిరి మండలంలోని ఎరువారిపల్లి గ్రామంలో జరిగిన మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా కె ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహించి గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అన్నారు.మన హక్కులను కాపాడుకోవాలంటే మనం అందరం ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.డి ఎల్ డి ఓ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మన చుట్టూ ఉండే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా వ్యాధులు ప్రబలే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. ప్రధానంగా వర్షాకాలం కావడంతో ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ఖాళీ ప్రదేశాల్లో నీళ్లు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యర్థ పదార్థాలతో కలిగే అనార్థాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎక్కడా కూడా చెత్తను బయట పారబోయకుండా చెత్త ట్రాక్టర్‌లోనే వేయాలన్నారు. ప్రధానంగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, తద్వారా కాలుష్యాన్ని సైతం నివారించవచ్చు అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు,గ్రామ సర్పంచ్ వెంకటయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం ముంతాజ్,సి డి పి ఓ సరోజినీ, సచివాలయం కార్యదర్శి వి రవి కుమార్, డిసిపిఓ దినేష్ కుమార్, పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 10)




నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల మూడు రోజులుగా జరుగుతున్న గేమ్స్, స్పోర్ట్స్ మీట్ మూడవ రోజు క్రీడా పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి కృష్ణ చైతన్య విద్యా సంస్థల ఫౌండర్ , చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, ఫౌండర్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై డైరెక్టర్ పర్వతరెడ్డి రాణా ప్రమోద్ రెడ్డి లతో కలిసి క్రీడాజ్యోతి వెలిగించి.. క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని.. వారితో కలిసి సరదాగా క్రికెట్ ఆడారు. ఈ క్రీడల్లో 3 వేలకు మందికి పైగా విద్యార్థులు పాల్గొని.. కబడ్డీ, కోకో,క్రికెట్, వాలీబాల్, ఫుట్ బాల్, చెస్ క్యారమ్స్ మొదలగు క్రీడల్లో పార్టిసిపేట్ చేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ , చైర్మన్ డాక్టర్ ఆర్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ..తమ కళాశాల విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటుగా శారీరక దృఢత్వం అలవారుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఫౌండర్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గత 26 సంవత్సరాలుగా కృష్ణ చైతన్య విద్యా సంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ.. విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే కళాశాల సిబ్బంది సహకారంతో 3 రోజులు గేమ్స్ స్పోర్ట్స్ అండ్ మీట్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడల్లో రానిస్తున్న తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్‌లు రామాంజనేయులు రెడ్డి, సుధారాణి, రామ్ గోపాల్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.





# భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం

### పొంగూరు గ్రామంలో పాల్గొన్న మంత్రి ఆనం




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 10)

భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పొంగూరు గ్రామంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు ప్రారంభించారు. మర్రిపాడు మండలం పొంగూరు గ్రామంలో రెవెన్యూ సదస్సుకు ఆత్మకూరు ఎమ్మెల్యే, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరయ్యారు. తొలిసారిగా మంత్రి హోదాలో పొంగూరుకు విచ్చేసిన తమ అభిమాన నేతకు ఎదురేగి ఘన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు స్వాగతం పలికారు. స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం రెవెన్యూ సదస్సు మంత్రి ప్రారంభించారు.

# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించం

### సీఐ ప్రభాకర్‌రావు

### సర్కిల్ పోలీసు అధికారులతో పట్టణంలో జల్లెడ

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, డిసెంబర్ 10)





యర్రగొండపాలెం పట్టణంలో రోజు రోజుకు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్న వేళ యర్రగొండపాలెం సీఐ సిహెచ్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో యర్రగొండపాలెం సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్ లు, పోలీసు సిబ్బంది పట్టణంలో ట్రాఫిక్ కు చర్యలు తీసుకున్నారు. ప్రధాన రోడ్లకు ఇరువైపులా ఉన్న వ్యాపారుల అక్రమణలను తొలగించారు ఎవరైనా రోడ్లపై వాహనాలు నిలిపిన నంబర్ ప్లేట్లు, లైసెన్స్ లు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలో నంబర్ ప్లేట్లు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. రోడ్లకు ఇరువైపులా షాపుల నిర్వహణదారులు ఆక్రమిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం సబ్ ఇన్స్పెక్టర్ పి చౌడయ్య, పుల్లలచెరువు, పెద్దారవీడు, దోర్నాల సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు చెక్



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 10)

గ్రామాలలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని పెద్దారవీడు మండల తహసిల్దారు శైలేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం పెద్దారవీడు గ్రామ పంచాయతీ పరిధిలో తహసిల్దార్ శైలేంద్ర కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామ సభను నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ఎంతోకాలంగా గ్రామాలలో ప్రజలు, రైతులు రెవెన్యూ సమస్యల పరిష్కారం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవిన్యూ సదస్సులో 28 అర్జీలు స్వీకరించారు. వాటిని కవిత గతిన పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తహసిల్దార్ అన్నారు. రెవిన్యూ సదస్సుల ద్వారా ప్రభుత్వ సేవలు అన్ని పూర్తిగా ఉచితంగా పొందవచ్చు అని ప్రజలు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. సదస్సులు ముగిసిన తర్వాత 45 రోజులో అర్జీ దార్లు అందించిన అర్జీలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపి, మండల సర్వేయర్ గోపాల్‌రెడ్డి, టిడిపి నాయకులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com